# గంజాయి స్మగ్లర్ అరెస్ట్

భారీగా పట్టుబడిన గంజాయి

2 లో




నేటి దినపత్రిక **సూర్య**

www.suryaa.com



**ఉమ్మడి వరంగల్**

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శనివారం | 21 | సెప్టెంబర్ | 2024 | పేజీలు : 10


# కురిసిన భారీ వర్షం....

# ఆగమైన అన్నదాత..





- నోటికాడికి వచ్చిన పంట నీటిపాలు
- కేసముద్రం మార్కెట్లో తడిసిన మొక్కజొన్న రాసులు
- కన్నీటి పర్యంతమవుతున్న రైతులు
- ఆదుకోవాలని వేడుకుంటున్న బాధిత రైతులు

కేసముద్రం, సెప్టెంబర్ 20, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండలంలో శుక్రవారం సాయంత్రం కురిసిన భారీ వర్షం వల్ల అన్నదాతలు ఆగమయ్యారు. రేయనక, పగలనక శ్రమించి పండించిన మొక్కజొన్న పంటను విక్రయించి సొమ్ము చేసుకుందామంటే నీటి పాలు కావడంతో రైతులు కన్నీటి పర్యంతమవుతున్నారు. కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కు శుక్రవారం 2724 బస్తాల మొక్కజొన్నలు విక్రయానికి రాగా గరిష్ట ధర క్వింటాలుకు రూ.2704, కనిష్ట ధర రూ.2051, మోడల్ రకం ధర క్వింటాలుకు రూ.2516 పలికింది. అయితే కొంతమంది రైతులు విక్రయానికి తెచ్చిన తేమలేని మొక్కజొన్నలను షెడ్డులలో రాసులుగా పోసుకున్నారు.శనివారం, ఆదివారం మార్కెట్‌కు సెలవు ఉండ డంతో కొంతమంది రైతులు కొద్దిగా తేమ ఉన్న తమ

మిగతా 2లో..

# పల్లెలకు గ్రామ పంచాయతీ నిధులు!



పాలకవర్గాలు లేకున్నా 15వ ఆర్థిక సంఘం నిధులు

2 లో

## దుర్గంగుట్టపై కాకతీయుల రాతికట్టడాలు అద్భుతం



- పర్యాటక ప్రాంతంగా దుర్గం గుట్ట అభివృద్ధి
- సెల్ఫీ పాయింట్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశం
- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

2 లో



## అభివృద్ధి పనుల్లో వేగం పెంచండి

8 లో

కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామి రెడ్డి వైస్ చైర్మన్ తో కలిసి క్షేత్ర స్థాయి లో పరిశీలన

## మున్నూరు కాపు కార్పొరేషన్‌కు చైర్మన్‌ను వెంటనే నియమించాలి

5 లో



మంత్రి కొండా సురేఖ ను కలిసిన మున్నూరు కాపు సంఘం నేతలు

## పల్లెలకు గ్రామ పంచాయతీ నిధులు....!

మొగుళ్ళపల్లి సెప్టెంబర్ 20మేజర్ న్యూస్ (సూర్య ): గ్రామపంచాయతీలకు 15 ఆర్థిక సంఘం నిధులు మంజూరైనట్లు అధికారులు తెలిపారు. జిల్లాకు అ న్ టైడ్ గ్రాంట్ కింద కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. జనాభా ఆధారంగా ఆయా గ్రామాల పంచాయతీలకు ఈ నిధులు కేటాయించనున్నారు. ఈ నిధులు ఒక్కో జిపి కి 9000 నుంచి 1,50,000 వరకు వచ్చే అవకాశం ఉంది. పంచాయతీ పాలకవర్గాల కాల పరిమితి ముగిసి ఆరు మాసాలు గడిచింది. పాలకవర్గాలు లేకపోవడంతో ఇప్పటివరకు ఆర్థిక సంఘం నిధులు రాక పంచాయతీలు ఆర్థిక ఇబ్బందుల్లో కొట్టుమిట్టాడుతున్నాయి. ఈ పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయడంతో పంచాయతీ కార్యదర్శులకు కాస్త ఉపశమనం లభించిందని చర్చించుకుంటున్నారు.

### అప్పులు చేస్తున్న కార్యదర్శులు...!

వాస్తవంగా పాలకవర్గాలు ఉంటేనే ఆర్థిక సంఘం నిధులు రావాలి. కానీ ఆరు మాసాలుగా నిధులు లేక పంచాయతీలు ఆర్థికంగా కూనరిల్లుతున్నాయి. ప్రభుత్వ కార్యక్రమాలతో పాటు పంచాయతీల్లో లైట్లు పోయిన, డ్రైనేజీ శుభ్రం చేయాలన్న, మోటార్ మరమ్మత్తులు , ఇలా ఏ పని చేయాలన్నా కార్యదర్శులు అప్పులు చేసి పనులు చేపిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీల్లో పనిచేసే మల్టీపర్పస్ వర్కర్ల వేతనాలు తప్ప, మిగతా ఎలాంటి పనులకు నీకు ఇవ్వడం లేదు. ఈ పరిస్థితుల్లో ఇప్పుడు వచ్చిన అన్ టైడ్ నిధులు కార్యదర్శులకు కాస్త ఉపశమనం కలిగించనున్నాయి.

### అన్ టైడ్ నిధులు అంటే...?

ఆర్థిక సంఘం టైడ్ ఆంట్ ఐడి గ్రాంటులను విడుదల చేసింది. టైడు నిధులు అంటే త్రాగునీరు, డ్రైనేజీ పనులకు మాత్రమే ఖర్చు పెట్టాలి. కానీ ఆన్ టైడు కింద వచ్చే నిధులను తాగునీరు డ్రైనేజీలతోపాటు, ఇతర పనులకు కూడా వాడుకోవచ్చు. ఇదే సందర్భంలో పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాసినట్లు సమాచారం. దీన్నిబట్టి ఈసారి పాలకవర్గం కొలువుదీరిన తర్వాతే ఆర్థిక సంఘం నిధులు వచ్చే అవకాశం ఉన్నట్లు అధికారులు తెలిపారు.

## గంజాయి స్మగ్లర్ అరెస్ట్

### భారీగా పట్టుబడిన గంజాయి



హనుమకొండ సూర్య ప్రతినిధి, సెప్టెంబర్ 19, మెజార్ న్యూస్: గంజాయి అక్రమ రవాణాకు పాల్పడుతున్న గంజాయి స్మగ్లర్లను హాసన్ పర్తి , తెలంగాణ యాంటీ డ్రగ్స్ వరంగల్ విభాగం పోలీసులు సంయుక్తంగా కలిసి ఆరెస్టు చేశారు. వీరి నుండి పోలీసులు సుమారు 85 లక్షల విలువ గల 338 కిలోల గంజాయితో పాటు గంజాయిని తరలిస్తున్న ట్రాక్టర్ ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అరెస్టు కు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా వివరాలను వెల్లడిస్తూ పోలీసులు అరెస్టు చేసిన నిందితుడు కిలో లక్ష్మీ నారాయణ పాతకోట, వైరామవరం మండలం, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వాడని తెలిపారు. మరో నిందితుడు అల్లూరి సీతారామరాజు జిల్లా కు చెందిన కిలో నారాయణ ఆదేశాల మేరకు నిందితుడు ఈ నెల 17 వ తేదీన ఒడిషా రాష్ట్రం , చితరకొండ మండలంకు చెందిన నాటుగురు వద్ద మూడు వందల ముప్పై ఎనిమిది కిలోల గంజాయిని 96 ప్యాకేట్లుగా మార్చి ఎవరికి అనుమానం రాకుండా ఉండేందుకు ట్రాక్టర్ ట్రాలీ అడుగు బాగంలో రహస్యంగా ఒక డబ్బాను ఏర్పాటు చేసిన అందులో గంజాయి ప్యాకేట్లను భద్రపర్చి వాటిని ట్రాక్టర్లో ధారకొండ నుండి కామా రెడ్డి జిల్లా,జూ బికనూర్, భద్రాచలం, ములుగు , హనుమకొండ , సిద్దిపేట మీదుగా గంజాయిని తరలించే క్రమంలో పోలీసులకు అందిన సమాచారం మేరకు గురువారం పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు హాసన్ పర్తి ఎస్.ఐ దేవేందర్ రెడ్డి హాసన్ పర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో అనంతర సాగర్ క్రాస్ రోడ్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానస్పదంగా వస్తున్న ట్రాక్టర్ ను పోలీసులు తనిఖీ చేయగా ట్రాలీ అడుగు భాగంలో రహస్యంగా ఏర్పాటు చేసిన డబ్బా లో గంజాయి ప్యాకట్లను గుర్తించినట్టు తెలిపారు. గంజాయిని అక్రమ రవాణాకు పాల్పడుతున్న ట్రాక్టర్ డ్రైవర్ ను పోలీసులు అదుపులోకి తీసుకోని విచారించగా నిందితుడు నేరాన్ని అంగీకరించాడని, నిందితుడుకి గంజాయి తీసుకరమ్మని చెప్పిన వ్యక్తితో పాటు గంజాయిని అందజేసిన వ్యక్తులు ఇరువురు ప్రస్తుతం పరారీలో ఉన్నారని పేర్కొన్నారు గంజాయిని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన తెలంగాణ యాంటీ డ్రగ్స్ వరంగల్ విభాగం ఏసీపీ సైదులు, కాజీపేట ఏసీపీ తిరుమల్ , తెలంగాణ యాంటీ డ్రగ్స్ వరంగల్ విభాగం ఇన్స్ స్పెక్టర్ సురేష్ , హసన్ పర్తి ఇన్స్ స్పెక్టర్ చేరాలు ఎస్. ఐ దేవేందర్ , రవితో పాటు ఇతర పోలీస్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అభినందించారు. మీడియా సమావేశంలో సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా, ఏసీపీలు దేవేందర్ రెడ్డి, నందిరాం నాయక్ పాల్గొన్నారు.

## కురిసిన భారీ వర్షం...

# ఆగమైన అన్నదాత...

మొదటి పేజీ తరువాయి..

మొక్క జొన్నలను మార్కెట్ కు విక్రయానికి తెచ్చి మార్కెట్ ఆవరణలో ఆరబోసుకొని ఆరిన తర్వాత విక్రయించుకుందా మని భావించారు. అదేవిధంగా మరి కొంతమంది రైతులు తాము ఆరబోసిన మొక్కలు తేమ లేకుండా అయిన తర్వాత అక్కడే రాసులుగా పోసుకోగా పలువురు వ్యాపారస్తులు మొక్కజొన్న రాసులను ఆన్ లైన్ విధానం ద్వారా కొనుగోలు చేశారు.ఆయా వ్యాపారులకు సంబంధించిన కూలీలు కొన్ని మొక్కజొన్న రాసులను బస్తాలలో నింపగా కొన్నింటికి తూకం వేయగా మరికొన్ని తూకం వేయాల్సి ఉంది. శుక్రవారం సాయంత్రం అనుకోకుండా, హఠాత్తుగా భారీ వర్షం కురియడంతో మార్కెట్ ఆవరణలో ఆరబోసిన మొక్కజొన్నలతో పాటు ఆవరణలోని ఇతర మొక్కజొన్న రాసులు సుమారు 700 బస్తాల






మొక్కజొన్నలు తడిసి ముద్దయ్యాయి. కొంతమంది రైతులు తమ మొక్క జొన్న రాసులపై పరదాలు కప్పి కాపాడుకునేందుకు చేసిన ప్రయత్నం సైతం ఫలించలేదు.వరద ఉధృతికి మొక్కజొన్నలు నీటిలో కొట్టుకుపోతుండగా మొక్కజొన్నలను కాపాడుకునేందుకు రైతులు తీవ్ర ప్రయత్నం చేసినప్పటికీ ఫలితం శూన్యం అయ్యింది.ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ.. నోటికి కాడికి వచ్చిన పంట నీటి పాలు అయ్యిందని, ప్రభుత్వం తడిచిన మొక్కజొన్నలను కొనుగోలు చేసి తమకు న్యాయం చేయాలని కోరుతూ కన్నీటి పర్యంతమవుతున్నారు. వర్షానికి తడిసిన మొక్క జొన్నలను కొనుగోలు చేసే విధంగా మార్కెట్ అధికారులు, ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందో లేదో వేచి చూడాల్సిందే మరీ.

## దుర్గంగుట్టపై కాకతీయుల రాతికట్టడాలు అద్భుతం

ములుగు, సూర్యప్రతినిధి సెప్టెంబర్ 19 (మేజర్ న్యూస్) : దట్టమైన అటవీ ప్రాంతంలో దుర్గం గుట్ట పై ఉన్న కాకతీయుల భారీ రాతి కట్టడాలు అద్భుతంగా ఉన్నాయని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. శుక్రవారం గోవిందరావుపేట మండలం దట్టమైన అడవిలో ఉన్న దుర్గం గుట్టను జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్, జిల్లా అటవీ శాఖ అధికారి రాహుల్ కిషన్ జాదవ్ తో కలిసి సందర్శించారు. జిల్లా కలెక్టర్ దట్టమైన అటవీ ప్రాంతంలో ట్రెకింగ్ చేస్తూ దుర్గం గుట్టపై ఉన్న కాకతీయుల భారీ రాతి కట్టడాలను పరిశీలించారు. దుర్గం గుట్ట ప్రాముఖ్యత, రాతి కట్టడాల చరిత్ర, అటవీ విస్తీర్ణం పలు అంశాలను జిల్లా కలెక్టర్ కు జిల్లా అటవీశాఖ అధికారి రాహుల్ కిషన్ యాదవ్ కులంకషంగా వివరించారు. అనంతరం తాడ్వాయి మండలంలోని బ్లాక్ బెర్రీ ఐలాండ్ పర్యాటక ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్, అటవీ శాఖ అధికారి రాహుల్ కిషన్ జాదవ్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దుర్గం గుట్ట, బ్లాక్ బెర్రీ ఐలాండ్ ప్రాంతాలను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేయాలని, ఇక్కడికి వచ్చే పర్యాటకుల కోసం సెల్ఫీ పాయింట్స్, దుర్గగుట్ట చుట్టూ పై భాగంలో రైలింగ్ ఏర్పాటు చేయాలని, బ్లాక్ బెర్రీ ఐలాండ్ లో పర్యాటకుల ఆటవిడుపు కోసం పలు క్రీడా అంశాలను ఏర్పాటు చేయాలని, చరిత్ర పర్యాటకులకు వివరించేందుకు గైడ్ ను ఏర్పాటు చేయాలని, క్లాక్ టవర్



వెళ్లే మార్గంలో చెక్కతో చేసిన మెట్లను అమర్చాలని అటవీ శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ క్లాక్ టవర్ పైభాగం నుంచి చుట్టూ అటవీ అందాలను తిలకించారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## ఆది దేవుడు ప్రజలను చల్లంగా చూడాలి

### చిలువేరు సమ్మయ్య గౌడ్



కేసముద్రం,సెప్టెంబర్ 20, మెజార్ న్యూస్ (సూర్య): అది దేవుడు ప్రజలను చల్లంగా చూడాలని సమ్మిగౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ అన్నారు. కేసముద్రం మండలం, కల్వల గ్రామంలోని సిద్ధి వినాయక భక్త మండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణపతి ఉత్సవాలకు, కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు సమ్మిగౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు సమ్మయ్య గౌడ్ శుక్రవారం హాజరై సిద్ధి వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా సమ్మయ్య గౌడ్ కల్వల గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆ సిద్ధి వినాయకుడిని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు ఓరుగంటి వెంకన్న,కొంతం శ్రీనివాస్, బొగ్గుల చంద్రం,మాచర్ల రమేష్, కూన మురళి, కుదురుపాక నాగేశ్వర్, కుదురుపాక ఏకాంతం, ఓరుగంటి కృష్ణమూర్తి, చిరగాని యాదగిరి, పాల సంజీవ, కుదురుపాక కళ్యాణ్,బేతు విజయ్, కొదురుపాక వెంకన్న,నీలం జిలాని, కొంతం రవి,పాడేటి దినేష్, కొంతం స్వరూప, స్రవంతి, జయమ్మ, చంద్రమ్మ, కుదురుపాక జ్యోతి తదితరులు పాల్గొన్నారు

# మీ ఆరోగ్యంతో పాటు మీరు నడిపే వాహనాల ఆరోగ్యం కూడా చూసుకోవాలి

### పోలీస్ వాహనాలను తనిఖీ చేసిన జిల్లా అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 20, మేజర్ న్యూస్(సూర్య): మహబూబాబాద్ జిల్లా పరిధిలోని మహబూబాబాద్ సబ్డివిజన్ కు చెందిన పోలీస్ వాహనాల పనితీరు, నిర్వహణను అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య శుక్రవారం మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలీస్ వాహనాలను నితరంతరంగా ప్రజాసేవలకు వినియోగించాల్సి ఉన్నందున ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలన్నారు. వాహనాలపై ప్రత్యేక శ్రద్ధ వహించలని, మంచి కండిషన్ లో ఉంచుకోవాలని






వాహన డ్రైవర్లను ఆదేశించినారు. పోలీసు అధికారుల ఆధీనం లో ఉన్న వాహనాలను సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, సొంత వాహ నంలా మంచి కండిషన్లో ఉంచి ఎప్పటికప్పుడు సర్వీసింగ్, ఇంజన్ ఆయిల్, టైర్ల నిర్వహణ, ఉత్తమ ప్రమాణాలను పాటించుకుంటూ, డ్రైవర్లకు నిర్వహణపై ప్రత్యేక శిక్షణ తరగతులను నిర్వహించాలని తెలియజేశారు. డ్రైవర్స్ సైతం వారి ఆరోగ్యం కాపాడుకోవాలని అన్నారు. నేత్ర పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. వాహనాల ఆరోగ్యం, డ్రైవర్స్ ఆరోగ్యం ముఖ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ(ఎంటీఓ) సోములు, ఆర్.ఐ అనిల్ డ్రైవర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## అశ్విని జ్ఞాపకార్థం మహా అన్నదానం

### కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర



గణపురం, సెప్టెంబర్ 20 మేజర్ న్యూస్ సూర్య: గణపురం మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు భూపాలపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్ కుమార్తె ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా శుక్రవారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై అశ్విని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండల సీనియర్ నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు ఉన్నారు.

## ఆరోగ్య డయాగ్నొస్టిక్స్ ను సందర్శించి నిర్వాహకులను సత్కరించిన ఆత్మీయులు

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 20, మేజర్ న్యూస్(సూర్య): మహబూబాబాద్ జిల్లా కు చెందిన ప్రముఖ వ్యాపారులు మాజీ బాస్కెట్ బాల్ జాతీయ క్రీడాకారుడు ముల్లంగి మోహన్ రెడ్డి కుమారుడు కోడలు హైదరాబాద్ లాంటి నగరాల్లో ఉండి వైద్యం చేసే అవకాశం ఉన్నప్పటికీ మన ప్రాంతంలో ప్రజలు ఇబ్బంది పడకూడదని తన కుమారుడు కోడలు ఈ ప్రాంతంలో ఉండి ప్రజలకు వైద్య సేవలు అందించాలని మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నూతనంగా ప్రారంభించిన ఆరోగ్య డయాగ్నొస్టిక్స్ ను సందర్శించి డాక్టర్ జ్యోతి రెడ్డి. ఎండి పాతోలజీ, మేనేజింగ్ డైరెక్టర్ అన్వేష్ రెడ్డి తదితరులను అభినందించి మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో అధునాతన విధానంలో పరీక్షలు నిర్వహించుకునే పరిస్థితులు వనరులు లేక ఇక్కడి ప్రజలు వరంగల్, ఖమ్మం లాంటి నగరాలకు వెళ్ళి ఇబ్బందులు పడుతున్న





సందర్భంలో మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో అధునాతన వసతులతో ఆరోగ్య డయాగ్నొస్టిక్స్ ఏర్పాటు చేసి ఇక్కడి ప్రజలకు అందుబాటులోకి వైద్య సేవలు తీసుకొచ్చిన అభినందించి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన మహబూబాబాద్ అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్షులు లయన్ బొడ్డుపల్లి ఉపేంద్రం, అంబేద్కర్ యువజన సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు కామ సంజీవ రావు, ఉషోదయ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పాలబిందెల మల్లయ్య,సిపిఐ మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి, ప్రముఖ వ్యాపారులు బండారు వెంకట రమణ, అంబేద్కర్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనర్ కాంగ్రెస్ నాయకులు ఇనుగుర్తి సుధాకర్, టిపిసిసి సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి అంబాల శివకుమార్ తదితరులు.

# ప్రతి పేదవాడికి కరెంట్ మీటర్ ఇవ్వడానికి కారణం ఎమ్మెల్యే మురళి నాయకే

### అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఘణపురపు అంజయ్య

మహబూబాబాద్ టౌన్, సెప్టెంబర్ 20, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ పట్టణంలోని అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఘణపురపు అంజయ్య అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంల ఆయన మాట్లాడుతూ మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో కొన్ని సంవత్సరాల నుంచి కరెంటు మీటర్ లేక, పేద ప్రజలు ఇల్లు కట్టుకొని కరెంటు మీటర్ లేక ఇబ్బంది పడుతున్న ప్రజల యొక్క బాధలు చూసి చలించి పోయిన మహబూబాబాద్ శాసనసభ్యులు డా. భూక్యా మురళి నాయక్ ట్రాన్స్కో సిఎండి వరుణ్ కుమార్ తో ఎమ్మెల్యే మాట్లాడి మొన్న కలెక్టర్ ఆఫీస్ లో జరిగినటువంటి రివ్యూ మీటింగ్ లో కూడా గ్రామీణ అభివృద్ధి పంచాయతీరాజ్ శాఖ మంత్రివర్యులు సీతక్క తో చర్చించి ఈ నియోజకవర్గంలో ఉన్నటువంటి పేద ప్రజలను గత టిఆర్ఎస్ ప్రభుత్వం విస్మరించిందని వెంటనే వారికి కట్టుకున్నటువంటి ప్రతి ఇంటికి ఇంటి నెంబర్



లేకున్నా కూడా ఎటువంటి ఆంక్షలు లేకుండా కరెంటు మీటర్ ఇవ్వాలని ఎమ్మెల్యే మురళి నాయక్ చెప్పడంతో ఇధి సాధ్యం అయిందని అన్నారు. అదే కాకుండా కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి ప్రతి ఒక్క హామీలు నెరవేరుస్తదని, త్వరలోనే పట్టణ కేంద్రంలో ఉన్నటువంటి ఇల్లు కట్టుకొని ఉన్న వాళ్ళకి కూడా ఇంటి నెంబర్ కూడా ఇస్తుందని ఎమ్మెల్యే ఫలితమే ఈ కరెంటు మీటర్లు ఇల్లు కట్టుకొని ఉన్న ప్రతి ఒక్క యజమాని ముందుగా 930/- రూపాయలు డిడి తీయించి సంబంధిత లైన్మెన్తో లేదా ఎ ఇ నీ ఆశ్రయించాలని అన్నారు. కొంతమంది బిఆర్ఎస్ నాయకులు మా కృషి ఫలితం అని మాట్లాడుతున్నారు అసలు అలా మాట్లాడడానికి వాళ్లకు ఏమాత్రం అర్హత లేదు అని, పది సంవత్సరాలు పరిపాలించి మహబూబాబాద్ పట్టణ ప్రాంతంలో పేద, ప్రజలను విస్మరించిన చరిత్ర మీది అని, హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో టీపీసీసీ ఓబీసీ స్టేట్ జాయింట్ కోఆర్డినేటర్ పిండ్రాల రాందాసు, డీసీసీ అధికార ప్రతినిధి ఆరేంద్ర వెంకటేశ్వర్లు, ఎస్టీ సెల్ మాజీ అధ్యక్షులు ప్రసాద్ నాయక్, ఐఎన్టియుసి టౌన్ అధ్యక్షులు మాందాటి శ్రీనివాస్, ఏ బ్లాక్ అధ్యక్షురాలు విజయలక్ష్మి, సత్య మనోరమ్మ మాధవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆవుల సతీష్, ఆకుల సంతోష్, రవీందర్, భీమా నాయక్ బాలాజీ నాయక్, తోట యాకన్న, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులు



స్టేషన్ ఘనపూర్, సెప్టెంబర్20,మేజర్ న్యూస్(సూర్య): ఈనెల 11 వ తేదీన జనగామ జిల్లా కేంద్రంలోని క్రిస్టన్ కళాశాల లో జరిగిన జిల్లా స్థాయి జూనియర్ సాఫ్ట్ బాల్ ఎంపికలలో స్టేషన్ ఘనపూర్ మండలం శివునిపల్లి జిల్లా పరిషత్ హై స్కూలుకు చెందిన విద్యార్థిని విద్యార్థులు మంచి ప్రతిభను కనబరిచి, రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపిక య్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కుసుమ రమేష్ శుక్రవారం తెలిపారు. ఎంపికైన వారిలో 9వ తరగతి విద్యార్థులు యన్ సాత్విక్, జీ తేజ, డి చరణ్, బి ఇందు లు ,10 వ తరగతి విద్యార్థులు జి వినయ్ , బి.మని, 8వ తరగతి విద్యార్థిని ప్రసన్న లు ఉన్నారు.ఈ రాష్ట్రస్థాయి పోటీలు ఈనెల 22 ,23వ తేదీలలో రాజన్న సిరిసిల్ల జిల్లాలోని సిరిసిల్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతాయని పాఠశాల (ఫిజికల్ డైరెక్టర్) వ్యాయామ దర్శకుడు కొండ రవి తెలిపారు. ఈ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ జ్యోతి, పాఠశాల పూర్వ విద్యార్థుల కమిటీ అధ్యక్షుడు జొన్నల రాజేశ్వర్, ఇతర సభ్యులు అభినందిస్తూ రాష్ట్రస్థాయిలో జరిగే సాఫ్ట్ బాల్ క్రీడలలో మంచి ప్రతిభను నైపుణ్యాన్ని కనబరిచి జాతీయ స్థాయికి ఎంపిక కావాలని , పాఠశాలకు,తమ గ్రామానికి మంచి పేరు తేవాలని తెలిపారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థినీ విద్యార్థులను జనగామ జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ సెక్రటరీ భగత్ , పాఠశాల ఉపాధ్యాయ బృందం, గ్రామ పెద్దలు అభినందించారు.

# ఈనెల 22న పట్టాభి రామాలయంలో సుదర్శన మహాయాగం

గణపురం, సెప్టెంబర్ 20 మేజర్ న్యూస్ సూర్య:ఈనెల 22న గణపురం మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి దేవాలయంలో శ్రీ సుదర్శన మహాయోగం నిర్వహించనున్నారు. ఆదివారం ఉదయం 9 గంటలకు కార్యక్రమం ప్రారంభం మవుతుందని ఆలయ అర్చకులు గోవర్ధన దుర్వాస చార్యులు, వేద పండితులు, గోవర్ధన వేణుగోపాలచార్యులు, గోవర్ధన శ్రీనివాసచార్యులు తెలిపారు. హైదరాబాద్ కు చెందిన పరాంకుశం శేషాచార్యులు, కృష్ణమాచార్యులు, పరాశరం వెంకట రత్నమాచార్యుల ఆధ్వర్యంలో సుదర్శన మహాయాగం నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.

# ఆర్డీవో,ఏసీపీలకు అంబేద్కర్ చిత్రపటాల బహుకరణ



స్టేషన్ ఘనపూర్,సెప్టెంబర్ 20, మేజర్ న్యూస్(సూర్య):బీఎస్పీ స్టేషన్ ఘనపూర్ బహుజన జ్ఞాన ప్రచార సభ సందర్భంగా బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షుడు జలగం ప్రవీణ్ ఆధ్వర్యంలో స్టేషన్ ఘనపూర్ డివిజన్ లో ఆర్డీవో డివస్ వెంకన్నకు ఏసీపీ భీమ్ శర్మ అలాగే మండల వ్యవసాయ అధికారి చంద్రన్ కుమార్ లకు డా.బీఆర్ అంబేద్కర్ చిత్రపటాలను శుక్రవారం బహుకరించారు. ఈకార్యక్రమంలో జ్ఞాన ప్రచార సభ ఆర్గనైజర్ సెక్రెటరీ జింకల బాబు, బాస్కుల నర్సయ్య, గుర్రం నవీన్ పాల్గొన్నారు.



# ప్రజా సమస్యలను విస్మరించిన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు

## సీపీఎం జిల్లా ప్రధాన కార్యదర్శి సాదుల శ్రీనివాస్

కేసముద్రం, సెప్టెంబర్ 20, మేజర్ న్యూస్ (సూర్య): కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలను విస్మరిస్తున్నాయని సీపీఎం పార్టీ మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు. తాళ్లపూసపల్లి గ్రామంలో సీపీఎం పార్టీ మహా సభను శుక్రవారం పార్టీ సీనియర్ నాయకులు మార్తినేని పాపారావు పార్టీ జెండా ఆవిష్కరించి ప్రారంభించారు.మాద శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన మహాసభలకు జిల్లా ప్రధాన కార్యదర్శి సాదుల శ్రీనివాస్, కార్యదర్శి వర్గ సభ్యులు గునిగంటి రాజన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ.. దేశంలో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు,దాడులను అరికట్టడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ కార్పొరేట్ సంస్థలకు విక్రయిస్తుందని,మణిపూర్ లో మారణ హోమం ఆపడంలో శ్రద్ధ చూపడం లేదని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో ఆరు గ్యారెంటీలు ప్రకటించి, అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో అమలు పరుస్తామని హామీ ఇస్తే ప్రజలు నమ్మి ఓట్లు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించారని,ఐతే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల హామీలను విస్మరిస్తున్నదని సాదుల శ్రీనివాస్ ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఎన్నికల హామీలను వెంటనే నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సీపీఎం పార్టీ




తాళ్లపూసపల్లి గ్రామ నూతన శాఖ కార్యదర్శిగా గొడిశాల వెంకన్న, సహాయ కార్యదర్శిగా మాద శ్రీనివాస్ ను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తులసిమొగ్గ శేఖర్, మేకల మురళి, మండల నాగమ్మ, గొడిశాల రమ, నాగుల కాంతమ్మ, బత్తుల చిన్న వెంకటయ్య, జన్నాటి జ్యోతి, దొంతర బోయిన సరిత, గుండెల శారద, పొన్నాల జ్యోతి, మల్లెల సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గో సంరక్షణకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి

## సాయి రత్న హాస్పిటల్స్ నిర్వాహకురాలు డాక్టర్ స్నిగ్ధ

## కోట గుళ్ళు గోశాల గోమాతలకు దాన బస్తాల వితరణ

గణపురం సెప్టెంబర్ 20 మేజర్ న్యూస్ సూర్య: గో సంరక్షణకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని గోవుల సంతతిని రక్షించుకోవాలని భూపాలపల్లి సాయి రత్న హాస్పిటల్స్ నిర్వాహకురాలు డాక్టర్ స్నిగ్ధ బొమ్మసాని అన్నారు.





శుక్రవారం ఆమె కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోట గుళ్ళు లో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం గోశాల గోమాతలకు దాన బస్తాలను అందజేశారు.ఈ సందర్భంగా అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. గోశాల గోమాతలకు దాన బస్తాలను అందజేసిన డాక్టర్ స్నిగ్ధకు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

# సత్ఫలితాలు ఇస్తున్న పాఠశాల కిచెన్ గార్డెన్స్



గీసుగొండ సెప్టెంబర్ 20 మేజర్ న్యూస్ (సూర్య) : మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన కిచెన్ గార్డెన్స్ మంచి ఫలితాలు ఇస్తున్నాయని ప్రధానో పాధ్యాయులు పట్టాభి తెలిపారు.విద్యాశాఖ ఆదేశానుసారం కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా కిచెన్ గార్డెన్ ద్వారా పండించిన బెండకాయ,బీరకాయ, టమాట కూరగాయల ను విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా మధ్యాహ్న భోజన కార్మికురాలు మున్నికి స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.పట్టాభి.కిచెన్ గార్డెన్ ఇంఛార్జి సబిత అందజేశారు.ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు జ్యోత్స్న ప్రభ, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.



# మృతురాలి కుటుంబానికి బియ్యం పంపిణీ

## పరామర్శించిన కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్

చెన్నారావుపేట సెప్టెంబర్ 20 (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని అక్కల్ చెడ గ్రామ శివారు లచ్చి నాయక్ తండాలో ఇటీవల మరణించిన బోడ అంబాలి మృతి పట్ల కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ విచారం వ్యక్తం చేశారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.అనంతరం ఆమె కుటుంబానికి ఆర్థిక సహాయంగా 50 కిలోల బియ్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు పులిశేరు రాజేందర్, మాజీ సర్పంచ్ తూటి పావని రమేష్, బాదావత్ వీరు నాయక్, భూక్య సురేష్, ముత్యం భద్రయ్య, బోనగిరి స్వామి, లావుడ్య వెంకన్న, భూక్య రవి, ఆకుల అశోక్, బాలు నాయక్, పూల్ సింగ్, షేక్ ఖయాజ్, తేజావత్ శివ, భూక్య రాజు, బాలు నాయక్, సురేష్, దేవేందర్, వీరు, వీరన్న, బాపుసింగ్, బాను ప్రసాద్, వీరు, బోడ పూల్ సింగ్, వీరు, తదితరులు పాల్గొన్నారు.

# భూ రికార్డుల పత్రాల అప్ లోడ్ ప్రక్రియను వేగవంతం చేయాలి

### గ్రూప్స్ కు సన్నద్ధమయ్యే విద్యార్థులకు సహకారం అందిస్తాం

### యువత లక్ష్యంతో చదివి ఉన్నత ఉద్యోగాలు సాధించాలి

### విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

జనగామ, ప్రతినిధి, సెప్టెంబర్20,మేజర్ న్యూస్(సూర్య): యువత గ్రూప్స్ ఉద్యోగాలు సాధిం చేందుకు కావల్సిన వనరులు కల్పిస్తామని, ఉద్యోగాలు సాధించి జిల్లా పేరు ను నిలపాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని గిర్ని గడ్డ లో ఉన్న తహసీల్దార్ కార్యాలయం, జిల్లా గ్రంధాల యం, ఎయిడెడ్ స్కూల్స్ లను కలెక్టర్ సందర్శించి నిర్వహణ తీరును పరిశీ లించారు. ముందుగా తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి భూ రికార్డు పత్రాల ను అప్లోడ్ చేస్తున్న కార్యక్రమ ప్రక్రియను పరిశీలిస్తూ నిర్వహణ తీరును అడిగి తెలుసుకున్నారు.జనగామ జిల్లా ల్యాండ్ రికారడ్స్ ప్రోగ్రాం ద్వారా ల్యాండ్ రికారడ్స్ స్కానింగ్ ప్రక్రియని పైలట్ ప్రాజెక్టు క్రింద మొదటగా జనగామ మండలం ను తీసుకొని మొదలు పెట్టడం జరిగిందని, ప్రతిరోజు 2వేల పత్రాలను స్కానింగ్ చేస్తు, ఇప్పటి వరకు 40 శాతం పూర్తి చేశామని ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ గౌతమ్ రెడ్డి కలెక్టర్ కు వివరించారు. పనితీరును మెరుగు పరిచేందుకు చర్యలు తీసుకోవాలని, త్వరితగతిన పూర్తి చేయాలని తహసీల్దార్ ను ఆదేశించారు. అదే కార్యాలయంలో ఉన్న ట్రెజరి గదులను పరిశీలిస్తూ వెంటనే పరిశుభ్రం చేయించి కార్యాలయ సిబ్బందికి వినియోగించాలన్నారు అదేవిధంగా గ్రంధాలయాన్ని సందర్శించారు. భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో తాత్కాలికంగా అనుకూలమైన భవనాలను గుర్తించి నివేదిక ఇవ్వాలన్నారు. కలెక్టర్ పాఠకులతో మాట్లాడుతూ తాత్కాలిక భవనం ఏర్పాటు చేస్తామని, శాశ్వత భవన నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఎయిడెడ్ పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. తెలుగు మాధ్యమంలో





కూడా యు పి పి ఎస్ సిఉద్యోగాలు సాధించే అవకాశం ఉన్నందున 100 శాతం ఉత్తీర్ణత సాధించడమే కాకుండా 10/10 జీపీఏ సాధించాలన్నారు. మధ్యాహ్న భోజన పథకాన్ని సందర్శించి భోజన నాణ్యతను పరిశీలించారు. వంటశాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు.బిల్లులకు సకాలంలో పేమెంట్ వస్తున్నదా, లేదా అని అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ వెంకన్న, ఈడీఎం గౌతమ్ రెడ్డి, డిటి జగన్ నాయక్, ఎయిడెడ్ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు శోభా కిరణ్, గ్రంధాలయం నిర్వాహకుడు కృష్ణ తదితరులు పాల్గొన్నారు



## ధాన్యం కొనుగోళ్ళకు కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి రూరల్ సెప్టెంబర్ 20 మేజర్ న్యూస్ సూర్య: వానా కాలం ధాన్యం కొనుగోళ్ళకు కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో వానాకాలం ధాన్యం కొనుగోలు కార్యాచరణ ప్రణాళిక రూపకల్పనపై వ్యవసాయ, పౌర సరఫరాలు, సహకార, గ్రామీణాభివృద్ధి శాఖ, తూనికలు, కొలతల శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ 2024-25 వానాకాలం ధాన్యం కొనుగోలుకు సన్నదం కావాలని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూ డాలని కొనుగోలు కేంద్రాల్లో త్రాగునీరు , టార్పాలిన్స్, గన్ని బ్యాగులు, తేమ సాంద్రత కొలిచే యంత్రాలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో సన్నరకం ధాన్యం ఎక్కువ సాగుచేసారని తెలిపారు.వ్యవసాయ అధికారుల నివేదిక ఆదారంగా కొనుగోలు కేంద్రాల సంఖ్యను పెంచాలని సూచించారు. ఎలక్ట్రానిక్ కాంటాలు ఉపయోగించాలని ధాన్యం తూకం విషయంలో అవకతవకలు జరగకుండా చూడాలని తూనికలు, కొలతల శాఖ అధికారి తనిఖీలు నిర్వహించి సీల్స్ పరిశీలించాలని ఆదేశించారు. జిల్లాలో పండించిన ధాన్యం మిల్లింగ్ చేసేందుకు మిల్లులను ట్యాగింగ్ చేయాలని తెలిపారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు చేసిన ధాన్యం మిల్లులకు రవాణా చేసేందుకు సౌకర్యం కల్పించాలని రవాణాశాఖ అధికారులకు సూచించారు.అకాల వర్షాలకు ధాన్యం తడవకుండా ధాన్యం నిలువ చేయడానికి అనుకూల స్థలాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలుగా ఎంచుకోవాలని సూచించారు. ధాన్యం రవాణా, ట్రాక్ షీట్ విషయంలో తగు జాగ్రత్తలు వహించాలని, రైతులు దళారులను నమ్మి మోసపోకుండా నేరుగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయాలు చేసే విధంగా తగు సూచనలతో కూడిన కరపత్రాలను, ఫ్లెక్సీలను , గ్రామాలలో ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో వ్యవసాయ అధికారి విజయ భాస్కర్, పౌర సరఫరాల అధికారి శ్రీకాంత్, సహకార అధికారి శైలజ, తూనికలు కొలతల అధికారి శ్రీలత పాల్గొన్నారు.

# దళితుల సమాధులను పరిరక్షిస్తాం

### ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

హనుమకొండ, సెప్టెంబర్ 20 మేజర్ న్యూస్ (సూర్య) పెద్దమ్మగడ్డ దళితుల సమాధులను పరిరక్షించడానికి తాను అండగా ఉంటానని,సిఎం దృష్టికి తీసు కెళ్ళి తగిన న్యాయం చేస్తానని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. శుక్ర వారం ములుగు రోడ్డు పెద్దమ్మగడ్డ గీ రోడ్డు వద్ద ధర్నా చేస్తున్న దళితులకు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎటువంటి అనుమతులు లేకుండా పెద్దమ్మగడ్డ దళితుల సమా





ధులను అధికారులు కూల్చివేయడంపై మండిపడ్డారు. దళితుల సమాధులను కూల్చుతుంటే చోద్యం చూస్తూ కొందరు మద్దతుగా నిలవడం చాలా దుర్మార్గమైన చర్య అని ఆగ్రహించారు.ఎన్నో ఏళ్లుగా వారు తమ భూముల పత్రాలు ఉన్న నిరక్ష్యారాశ్యత వలన మ్యుటేషన్, పట్ట చేసుకోలేదని అన్నారు.ఇదే అధనుగా చేసుకుని కొందరు వ్యక్తులు రిజిస్ట్రేషన్ చేసుకుని అన్యాయంగా కూలగొట్టారని తెలిపారు.చట్టపరమైన చర్యలు తీసుకొని దోషులకు శికపడేలా చేస్తానని హామీ ఇచ్చారు. నగరంలో లాండ్ ఆర్డర్ లేకుండా సమస్య నిర్ములన చేసేలా సీపీ,రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని అన్నారు.

## మున్నూరు కాపు కార్పొరేషన్ కు చైర్మన్ ను వెంటనే నియమించాలి

### మంత్రి కొండా సురేఖ కలిసిన మున్నూరు కాపు సంఘం నేతలు

హనుమకొండ సూర్య ప్రతినిధి, సెప్టెంబర్ 19, మేజర్ న్యూస్: మున్నూరు కాపు కార్పొరేషన్ కు చైర్మన్ ను వెంటనే నియమించాలని కోరుతూ తెలంగాణ వెనుకబడిన తరగతుల సాధికారత సంఘం ఆధ్వర్యంలో మన్నూరు కాపు సంఘం నేతలు శుక్రవారం మంత్రి కొండా సురేఖ ను జూబ్లిహిల్స్ లోని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మున్నూరు కాపులకు ఇచ్చిన వాగ్ధానాలను నెరవేర్చే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి విషయాన్ని తీసుక పోవాలని వారు మంత్రి సురేఖను కోరారు. మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య ఆధ్వర్యంలో పలు జిల్లాలకు చెందిన మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షులు మంత్రి సురేఖ ను ఘనంగా సన్మానించారు . ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ కాపుల సంక్షేమం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి విషయాన్ని తీసుక పోయి మున్నూరు కాపు కార్పొరేషన్ కు ఛైర్మన్ ను నియమించేలా చర్యలు చేపట్టడంతో పాటు, మున్నూరు కాపుల సంక్షేమం పై చర్చిస్తానని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. మున్నూరు కాపు కార్పొరేషన్ ను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 5 నెలల్లోనే ఏర్పాటు చేసిన విషయాన్ని మంత్రి సురేఖ గుర్తు చేశారు. కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం నేతలు పాల్గొన్నారు.



# ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యను అందించాలి

- మెనూ ప్రకారం భోజనం, వసతి కల్పించాలి
- సీజనల్ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి
- పరిసరాలు పరిశుభ్రత ఉంచుకోవాలి
- వసతి గృహాలు,స్టోర్ రూమ్, స్టడీ రూమ్‌లు శుభ్రం ఉండేలా చూడాలి
- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మరిపెడ, సెప్టెంబర్ 20,మేజర్ న్యూస్ (సూర్య): జిల్లాలోనీ మహబూబా బాద్ మండలం, పర్వతగిరి హై స్కూల్,చిన్నగూడూరు మండల కేంద్రంలోని కస్తూరిబా,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,జిల్లా పరిషత్ హైస్కూల్,అంగన్వాడి కేంద్రం,చిన్నగూడూరు -ఉగ్గంపల్లి మధ్యలో ఉన్న ఆకేర్ వాగు,మరిపెడ మండల కేంద్రంలోని కస్తూరిబా వసతి గృహం,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,గిరిజన ఆశ్రమ పాఠశాలను శుక్రవారం ఆకస్మిక తనిఖీలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యా బోధనలు అందించాలని, మెనూ ప్రకారం భోజనం వసతి కల్పించాలని, మరుగుదొడ్ల పరిశుభ్రత పాటించా లని ,విద్యుత్ నిరంతరం ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, కాంపౌండ్ వాల్స్ సరిచూసుకోవాలని,వసతి గృహాలలో డైనింగ్ హాల్స్, కిచెన్,స్టడీ రూమ్,శుభ్రత పాటించాలని,క్రమం తప్పకుండా షెడ్యూలు ప్రకారం పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించాలని, విద్యార్థిని విద్యార్థుల యొక్క హెల్త్ ప్రొఫైల్ పరీక్షిస్తూ ఉండాలని సంబంధిత ప్రిన్సిపల్స్,వార్డెన్లు ఆదేశించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, హెల్త్ సబ్ సెంటర్స్ ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని,ఫీవర్ ఇంటింటి సర్వే నిర్వహించి, సీజనల్ వ్యాధులు మలేరియా ,డెంగ్యూ, తదితర వైరల్ ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు వహించాలని,కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సాధారణ ప్రసవాలు ప్రోత్సహించాలని, ఇన్ పేషెంట్ లకు వైద్య సేవలు



అందించాలని, తగినన్ని మందులు సిద్ధంగా ఉంచుకోవాలని వైద్య పరీక్షలు నిర్వహించాలని, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ అవసరం ఉన్నచోట వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు.పౌష్టిక ఆహారం లోపం కలిగిన శ్యామ్ పిల్లలకి బాలామృతం పౌష్టిక ఆహార పదార్థాలు అందించి మ్యామ్ లోకి తీసుకురావడానికి వైద్య ఆరోగ్యశాఖ,ఐసిడిఎస్ సిబ్బంది షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.గ్రామాలు,మున్సిపల్ పరిధిలలో శానిటేషన్, పాకింగ్,తడి చెత్త,పొడి చెత్త వేరు చేసి సెగ్రిగేషన్ చేయాలని,సీజనల్ వ్యాధులు రాకుండా, పరిసరాలను పరిశుభ్రంగా ఉం



చుకునే విధంగా సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. మరిపెడ మండల కేంద్రంలోని కస్తూరిబా వసతి గృహంలో జరుగుతున్న స్వయం పరిపాలన దినోత్సవంలో పిల్లలతో కలిసి పాల్గొన్నారు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కి వైద్య పరీక్షలకు వచ్చిన తాళ్ల ఊకకుంట చెందిన శరణ్యతో మాట్లాడుతూ వివరాలు అడిగి తెలుసుకున్నారు.సానిటేషన్ నిర్వహణ,సీజనల్ వ్యాధుల నియంత్రణ,వసతి గృహాల తనిఖీలు,తదితర కార్యక్రమాలపై ప్రత్యేక అధికారులను నియమించి జిల్లాను ఆరోగ్యవంతమైన జిల్లాగా తీర్చిదిద్దుటకు పక్క ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని కలెక్టర్ తెలిపారు. వారి వెంట తొర్రూరు ఆర్డీవో నరసింహారావు,చిన్న గూడూరు,తహసిల్దార్ మహబూబ్ అలీ,ఎంపీడీవో రామారావు,మరిపెడ తహసిల్దార్ సైదులు, ప్రిన్సిపల్ మాధవి,హరిసింగ్ రాథోడ్,మెడికల్ ఆఫీసర్ రవి నాయక్, సంబంధిత అధికారులు ఉన్నారు.

# రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు జల్లి విద్యార్థినిలు

### అభినందించిన పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరళ

చెన్నారావుపేట సెప్టెంబర్ 20 (సూర్య మేజర్ న్యూస్): రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు జల్లి జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థినిలు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరళ శుక్రవారం తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 10 తేదీన జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం హనుమకొండలో నిర్వహించిన 10వ సబ్ జూనియర్ సాఫ్ట్ బాల్ పోటీలో పాఠశాలకు చెందిన రాజేశ్వరి, ఆశ్రిత, అంజలి అనే విద్యార్థినిలు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలు ఈ నెల 21, 22, 23 వ తేదీలలో కరీంనగర్ జిల్లా సిరిసిల్లలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతాయని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థినిలను పాఠశాల పిడి బిక్షపతి నాయక్, ఏఎంసి చైర్మన్ సుజాత, ఉపాధ్యాయులు నాగేశ్వర చారి, జగన్మోహన్, వెంకటేశ్వరరావు, సరిత అశోక్, శైలజ, అనిత, పద్మావతి, తదితరులు అభినందించారు.



## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయంగా రూ.10 వేల అందజేత



చెన్నారావుపేట సెప్టెంబర్ 20 (సూర్య మేజర్ న్యూస్): మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయంగా రూ.10 వేలను అందించారు. మండలంలోని జల్లి గ్రామంలో ఇటీవల చీకటి వీరస్వామి అనారోగ్యంతో మృతి చెందాడు. అతని కుటుంబాన్ని గణపతి యూత్ సభ్యులు పరామర్శించి ఆర్థిక సహాయంగా రూ. 10 వేల రూపాయలను అందజేశారు.ఈ కార్యక్రమంలో గణపతి యూత్ అధ్యక్షులు ఇండ్ల సునీల్, ఉపాధ్యక్షులు తండ రమేష్, క్యాషియర్ వంగపండ్ల చిన్నరాజు, సభ్యులు పోలిశెట్టి సతీష్, జంపాల వీరన్న, పిల్లల వీరన్న, భీముడు సందీప్ రెడ్డి, జంపాల వీరన్న, జంపాల భాస్కర్, దొంతరబోయిన రాజేందర్, ఇరుకుల రవి, దేశెట్టి సురేష్, నూనె శ్రీనాథ్, ఇరుకుల రవి, గందె అభిలాష్, మంచాల భరత్, తుమ్మేటి శేఖర్, గణపతి యూత్ సభ్యులు, పాల్గొన్నారు.

## విద్యార్థి దశలో ఇంటర్మీడియట్ అనేది మలుపు తిప్పే దశ

### నలంద విద్యాస్థంస్థల అధినేత డోలి సత్యనారాయణ

మహబూబాబాద్ టౌన్, సెప్టెంబర్ 20, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని నలంద జూనియర్ కళాశాలలో ఇంటర్ మీడియట్ విద్యార్థులు కళాశాలలో నూతన విద్యార్థులకు పూర్వా విద్యార్థులు స్వాగత కార్యక్రమని ఘనంగా ఏర్పాటు




చేశారు, ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా నలంద విద్యసంస్థల అధినేత డోలి సత్యనారాయణ, డైరెక్టర్ డోలి సాధన నలంద జూనియర్‌కళాశాల ప్రిన్సిపాల్ శ్రీపాల్ రెడ్డి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డోలి సత్యనారాయణ మాట్లాడుతూ కళాశాల స్థాయిలో సీనియర్ విద్యార్థులు ,జూనియర్ లకి స్వాగతం పలుకుతూ కార్యక్రమం ఏర్పటు చేయడం అభినందనీయమని ,విద్యార్థులకు ఇంటర్ మీడియట్ అనేది జీవితం మలుపుతిప్పే విద్య అని, శ్రద్ధ తో చదువుపై ఆసక్తితో ఒక లక్ష్యం నిర్దేశించుకొని ఎలాంటి ఆకర్షణలకులోనవకుండాఉన్నత విద్యలు చదవాలని అన్నారు, అదేవిదంగా పుస్తక పఠనం, వార్త పత్రికల పఠనం అలవర్చుకోవాలి అం అన్నారు, ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో అధ్యాపకులు ప్రసాద్, రవిశంకర్, నరేష్, రాజు, ఉప్పలయ్య, భిక్షపతి, యుగేందర్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు పాల్గొన్నారు.



## విద్యార్థులకు పోషకాహారం పై అవగాహన

జఫర్ గడ్, సెప్టెంబర్ 20 మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రంలోని బాలికల గురుకుల విద్యాలయంలో శుక్రవారం పోషక మాసం సందర్భంగా పోషక ఆహారంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పోషక విలువలు కలిగిన వివిధ రకాల ఆహార పదార్థాలను తీసుకొని వచ్చి ప్రద ర్శించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్లు అనిత, సుజాత మాట్లాడుతూ పిల్లల్లో చక్కటి ఎదుగుదలకు ప్రతిరోజు పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. ఆకుకూరలు, కోడిగుడ్లు, ఆయా సీజన్లలో దొరికే పండ్లను పక్కు పల్లి పట్టీలు నువ్వుల ఉండలు తోపాటు పీచు పదార్థాలు అధికంగా లభ్యమయ్యే పౌష్టికాహారం తినాలని పేర్కొన్నారు. పిల్లల ఏ ఏ ఆహార పదార్థాలు తీసుకోవడం వల్ల పిల్లల కు ఏ రకంగా ఉపయోగపడతాయో వివరించారు. ఈ కార్యక్రమంలో గురుకుల ప్రిన్సిపాల్ వరలక్ష్మి, అంగన్వాడీ ఉపాధ్యాయులు ఎస్ రాజ కళ, సోమలక్ష్మి ఉమా, నాగమణి, రాజేశ్వరి, జగదీశ్వరి ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు

## మల్లంపల్లి విద్యార్థినుల ఎంపిక

దుగ్గొండి సెప్టెంబర్ 20 (మేజర్ న్యూస్ ):ఇటీవల జిల్లా స్థాయి లో నిర్వహించబడిన సాఫ్ట్ బాల్ పోటీలలో మల్లంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచినట్లు



పాఠశాల ప్రధానోపాధ్యాయులుభద్రమ్మ తెలిపారు. పాఠశాలలో 9 వతరగతి చదువుతున్న విద్యార్థినులు జనగం కావ్యశ్రీ, అనుముల కీర్తన సిరిసిల్లలో నిర్వహింపబడే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థినులను, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ లింగమూర్తి ని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు,పాఠశాల ఉపాధ్యాయులు శుక్రవారం అభినందించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షురాలు రజిత అభినందించారు.

# ఇనుగుర్తి మండల పీఆర్టీయు మండల శాఖ ఏకగ్రీవ ఎన్నిక




ఇనుగుర్తి, సెప్టెంబర్ 20, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం విలేజ్ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన పీఆర్టియు సర్వసభ్య సమావేశంలో ఇనుగుర్తి మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఇనుగుర్తి మండల శాఖ అధ్యక్షునిగా సూరం భాస్కర్,ప్రధాన కార్యదర్శిగా పెరుమాండ్ల రమేష్,అసోసియేట్ అధ్యక్షులుగా రాజేష్ కుమార్, మహిళా ఉపాధ్యక్షురాలుగా బి. అమృత,కార్యదర్శులుగా రౌతు లక్ష్మీనారాయణ, దేవేందర్ లను ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారులుగా క్లెం వెంకట్ రెడ్డి,రాచకొండ ఉపేందర్ లు వ్యవహరించారు. ఈ సందర్భంగా సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సంకా బద్రి నారాయణ మాట్లాడుతూ మిగిలిపోయిన పిజి హెచ్ ఎమ్ ల పోస్టులను సైతం త్వరలో నింపే విధంగా పిఆర్టియు కృషి చేస్తుందని,మండలంలోని ప్రతి సభ్యుడు పిఆర్టియు చేసే కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని కోరారు. మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల సతీష్ రెడ్డి మాట్లాడుతూ త్వరలో ఉమ్మడి సర్వీస్ రూల్స్ సాధించే దిశగా పిఆర్టియు ప్రయత్నం చేస్తుందని,317 జీవో ద్వారా నష్టపోయిన ఉపాధ్యాయులకు న్యాయం చేసే విధంగా పి ఆర్ టి యు కృషి చేస్తుందని తెలిపారు.ఈ సమావేశంలో కేసముద్రం మండల శాఖ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు గోపాల శ్రీధర్,బీరం జనార్దన్ రెడ్డి,మండల నోడల్ ఆఫీసర్ కొత్త జగన్మోహన్ రెడ్డి,కాలేరు యాదగిరి,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రాపోలు యాకయ్య,రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారు నరేందర్,జిల్లా ఉపాధ్యక్షు లు వీరభద్రయ్య,రమేష్ రెడ్డి,గొట్టిముక్కల శ్రీనివాస్ రెడ్డి తో పాటు పలువురు సంఘం సభ్యులు పాల్గొన్నారు

# ఘనంగా మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలు



మహబూబాబాద్ టౌన్, సెప్టెంబర్ 20, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ పట్టణంలో గౌసియా మాసిద్ ఎదురుగా మహమ్మద్ ప్రవక్త జన్మదిన మాస శుభా సందర్భంగా శుక్రవారం మధ్యాహ్నం అహ్లే సున్నతుల్ జమాత్ కమీటి ఆద్వర్యంలో మహాఅన్నదానం (దమ్ కి చికేన్ బిర్యానీ)కద్దు కా ఖీర్ (పయాసం)సూమరు 1500, మంది పేద ప్రజలకు మహాఅన్నదానం కార్యక్రమని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ ఫరిద్, మహ్మద్ ఖలీల్, మహ్మద్ అసద్, మహ్మద్ గౌస్, సయ్యద్ అహ్మద్ రిజ్వీ, సయ్యద్ జాకిర్, యూత్ సభ్యులు గయాజ్, అస్లం, మోహసిన్, ఫజిల్, ఫయిజల్, మఖ్సుద్, సమీర్, సయిద్, దిలవార్, అన్సారీ, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.





# గ్రామపంచాయతీ ఆద్వర్యంలో ఇన్సూరెన్స్

## జిల్లా పరిషత్ సీఈఓ రాంరెడ్డి

గీసుగొండ సెప్టెంబర్ 20 మేజర్ న్యూస్ (సూర్య) గ్రామాలు పరిశుభ్రంగా ఉన్నాయంటే గ్రామ పంచాయితీల్లో పనిచేస్తున్న మల్టీ పర్పస్ వర్కర్ల చలువేనని జిల్లా పరిషత్ సీఈఓ రాంరెడ్డి, డిఆర్డీఓ కౌసల్య దేవి అన్నారు.స్వచ్చతా హీ సేవ పక్షోత్సవాల్లో బాగంగా గీసుకొండ మండల ములోనీ ఊకల్ గ్రామాన్ని శుక్రవారం సందర్శించి గ్రామములో చేపడుతున్న పారిశుధ్య పనులను వారు పరిశీలించారు.ఈ సంధర్భంగా సీఈఓ రాంరెడ్డి మాట్లాడుతూ గ్రామస్థులు తమ ఇంటితో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అపరిశుభ్రమైన కలుషితాలను, తడి,పొడి చెత్తను ఓపికగా సమీకరించి డంపింగ్ యార్డ్ లకు చేర్చే మల్టీ పర్పస్ వర్కర్ల సేవలు మరువలేనివి అన్నారు.స్థానిక ఆరోగ్య కేంద్రాల్లో వారికి రెండు నెలలకు ఒక సారి హెల్త్ చెకప్ చేయించాలని మండల మెడికల్ అధికారిని కోరారు. బూట్లు,గ్లౌజులు,మెడికల్ కిట్లు,గుడ్లు, పౌష్టిక ఆహారాన్ని అందించాలని పంచాయితి కార్యదర్శిని ఆదేశించారు.డిఆర్డీఓ కౌసల్య దేవి మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్న మల్టిపర్పస్ వర్కర్లు చేస్తున్న సేవలకు వాళ్ల కాళ్ళు కడుగుతామని అన్నారు.వారికి గ్రామ పంచాయతీల నుండిహెల్త్ ఇన్సూరెన్స్ చేపించాలనీ సూచించారు. గ్రామ నైసర్గిక స్వరూపాన్ని విలేజ్ మ్యాప్ ద్వారా పంచాయితి కార్యదర్శి, మహిళా సంఘం సభ్యుల ద్వారా వివరించారు.ఈ కార్యక్రమములో స్వచ్ భారత్ కన్సల్టెంట్ శ్రీనివాసరావు,అడీ షినల్ పిడి మంజుల దేవి,ఇన్చార్జి ఎంపిడిఓ కమలాకర్, ఎంపిఓ అడేపు ప్రభాకర్, మెడికల్ ఆఫీసర్ మమత, ఎ యన్ యం సదాలక్ష్మి, ఏపీఎం సురేష్ కుమార్, ఎపిఓ చంద్రకాంత్, క్లస్టర్ టిఎలు జెల్ల సుధాకర్,సురేష్, పంచాయితి కార్యదర్శి శ్రీధర్,గ్రామస్థులు పాల్గొన్నారు.

# అదుపు తప్పితే ......

# అనంత లోకాలకే.....?

## పెద్ద వాగు బ్రిడ్జి వద్ద పొంచి ఉన్న ప్రమాదం



మొగుళ్ళపల్లి సెప్టెంబర్ 20 మేజర్ న్యూస్ (సూర్య ): ఆదమరిచి ప్రయాణం చేస్తూ అదుపు తప్పితే అనంత లోకాలకు వెళ్లడం ఖాయమని ప్రయాణికు లు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మండలంలో ని పెద్ద వాగు బ్రిడ్జి వద్ద గతంలో బతుకమ్మ విగ్రహం ఏర్పాటు చేశారు. గత ఏడాది కురిసిన భారీ వర్షా లకు వరద పోతేట్టడంతో ఎడమ వైపు బ్రిడ్జి కోతకు గురై మట్టికోట్టుకుపోవడం తో బతుకమ్మ విగ్రహం గంగమ్మ ఒడిలోకి కలిసి పోయింది. అప్పటినుంచి కొంచెం కొంచెం బ్రిడ్జి సైడ్ మొరం కుదించుకు పోతుందని పలువురు తెలిపారు. కోతకు గురైన సైడ్ వాల్ కి ప్రధాన రహదారి కి కనీసం మీటర్ దూరం లేకపోవడం విశేషం. రాత్రి వే ళ్ళల్లో పెద్ద పెద్ద వాహనాలు వస్తుంటే ఎదురుగా వచ్చే లైట్లు ఫోకస్ అంచనా వేయలేక పోతే వాగులో పడే ప్రమాదం ఉంటుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత సమ్మక్క సారక్క జాతరప్పుడు ప్రమాదం పొంచి ఉందని సమాచారం అందగా తాసిల్దార్ చొరవ తీసుకొని అపాయా స్టిక్కర్ ఏర్పాటు చేశారు. ఈ ప్రాంతంలో ఈ మధ్యనే యాక్సిడెంట్ అయి ప్రాణాలు పోయినా సంఘటనలు కూడా ఉన్నాయి. కావున సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకొని , డేంజర్ బ్యానర్లు ఏర్పాటు చేయాలని కోరారు.

# విచారణ చేయకుండానే అక్రమంగా కేసు నమోదు చేశారు

## మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజ్ కుమార్



జఫర్ గడ్, సెప్టెంబర్ 20 మేజర్ న్యూస్(సూర్య): మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో ఈ నెల 16న గణేష్ నిమజ్జనం రోజున తిక్కం వరుణ్ సందేశ్(16) అనే మైనర్ బాలునికి మద్యం తాగించారని ఆరోపణతో తనపై పోలీసులు తప్పుడు కేసు పెట్టారని ఎలాంటి విచారణ చేయకుండానే కేసు నమోదు చేయడం ఏంటని మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ర పెంతల రాజ్ కుమార్ ప్రశ్నించారు. శుక్రవారం గ్రామంలో గణేష్ ఉత్సవ కమిటీ గ్రామ పెద్దలతో కలసి అనే విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. వార్తాపత్రికలలో తనపై కేసు నమోదు అయిన విషయం వచ్చే వరకు తనకు తెలియదని, కొందరు వ్యక్తులు రాజకీయంగా ఎదుర్కోలేక ప్రోత్బలంతోనే తప్పుడు కేసులు పెట్టించారు.పోలీసులు పూర్తిస్థాయిలో విచారణ చేసి న్యాయం తనకు న్యాయం చేయాలని తనపై కేసు ఎత్తివేయాలని ఆయన డిమాండ్ చేశారు లేనియెడల అవసరమైతే న్యాయస్థానాన్ని ఆక్రమించి తన పరువుకు భంగం కలిగించిన వారిపై పరువు నష్టం దావా వేస్తానని ఆయన హెచ్చరించారు. గణేష్ నిమగ్నంలో ఉత్సవంలో పాల్గొన్న అనే తప్ప ఉత్సవ కమిటీ లోను విగ్రహ ప్రతిష్టలను తాను లేనని, ఆ మైనర్ బాలుడితో తాను మాట్లాడను కూడా లేదని అన్నారు. పోలీస్ ఉన్నత అధికారులు పూర్తిస్థాయిలో న్యాయవిచారణ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# పీఆర్టీయు కేసముద్రం మండల శాఖ ఏకగ్రీవ ఎన్నిక





కేసముద్రం, సెప్టెంబర్ 20, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం విలేజ్ జడ్పీ హైస్కూల్ లో ఏర్పాటు చేసిన పీఆర్టీయు సర్వసభ్య సమావేశంలో సంఘం కేసముద్రం మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కేసముద్రం మండల శాఖ అధ్యక్షునిగా గోపాల శ్రీధర్, ప్రధాన కార్యదర్శిగా బీరం జనార్ధన్ రెడ్డి,అసోసియేట్ అధ్యక్షులుగా బండారు హరికృష్ణ, మహిళా ఉపాధ్యక్షురాలుగా ఓరుగంటి పద్మశ్రీ, కార్యదర్శులుగా కర్పూరపు సురేష్ ,కన్నోజు అరుణ ను ఎన్నుకున్నారు.ఎన్నికల అధికారులుగా క్లెం వెంకటరెడ్డి, రాచకొండ ఉపేందర్ వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి హాజరైన సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సంకా బద్రి నారాయణ మాట్లాడుతూ.. మిగిలిపోయిన పీజీ హెచ్ఎం ఖాళీలను సైతం త్వరలో నింపే విధంగా పీఆర్టీయు కృషి చేస్తుందని, మండలంలోని ప్రతి సభ్యుడు పీఆర్టీయు సంఘం చేసే కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల సతీష్ రెడ్డి మాట్లాడుతూ.. త్వరలో ఉమ్మడి సర్వీస్ రూల్స్ సాధించే దిశగా పీఆర్టీయు ప్రయత్నం చేస్తుందని,317 జీవో ద్వారా నష్టపోయిన ఉపాధ్యాయులకు న్యాయం చేసే విధంగా సంఘం కృషి చేస్తుందని తెలిపారు.ఈ సమావేశంలో ఇనుగుర్తి మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సూరం భాస్కర్ రెడ్డి,పెరుమాండ్ల రమేష్ గౌడ్ ,మండల నోడల్ ఆఫీసర్ కొత్త జగన్మోహన్ రెడ్డి,కాలేరు యాదగిరి,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రాపోలు యాకయ్య,రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారు నరేందర్, జిల్లా ఉపాధ్యక్షులు కుర్న హరినాథ్,పత్తి వీరస్వామి, క్లెం వీరభద్రయ్య ,రమేష్ రెడ్డి,గొట్టిముక్కల శ్రీనివాస్ రెడ్డి తోపాటు పలువురు సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## మిల్లర్లు సిఎంఆర్ డెలివరిని త్వరితగతిన పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి రూరల్ సెప్టెంబర్ 20 మేజర్ న్యూస్ సూర్య:మిల్లర్లు సిఎంఆర్ డెలివరిని త్వరిత గతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు.శుక్రవారం ఐడిఒసి కార్యాలయపు కాన్ఫరెన్స్ హాలులో రైస్ మిల్లర్ల, పౌర సరఫరాల అధికారులతో సిఎంఆర్ డెలివరి గురించి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మిల్లర్లు సిఎంఆర్ డెలివరిని త్వరిత గతిన పూర్తి చేయాలని, ప్రభుత్వం ఈ నెల 30 వ తేదీ వరకు సమయం ఇచ్చిందని పెండింగ్ సిఎంఆర్ డెలివరిని పూర్తి చేయాలని అన్నారు. ప్రతి రోజు క్రమం తప్పకుండా మిల్లింగ్ జరగాలని నిర్ణీత సమయానికి సిఎంఆర్ డెలివరి పూర్తి చేయాలని ఆదేశించారు.సిఎంఆర్ డెలివరి చేయని మిల్లులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని,100 శాతం సిఎంఆర్ డెలివరి చేయని మిల్లులకు ఖరీఫ్ ధాన్యాన్ని కేటాయించడం జరగదని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పౌర సరఫరాలసంస్థ మేనేజర్ రాములు, పౌర సరఫరాల అధికారి శ్రీకాంత్, రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ పరీక్ష కేంద్రాల వద్ద సౌకర్యాలు కల్పించాలి

### అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్20,మేజర్ న్యూస్(సూర్య): ఓపెన్ పరీక్ష కేంద్రాల వద్ద సౌకర్యాలు కల్పించాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో సూచించారు.శుక్రవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో అధ్యక్షతన టెన్త్ క్లాస్, ఇంటర్మీడియట్, ఓపెన్ ఎగ్జామ్స్ పై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.అక్టోబర్ 3వ తేదీ నుండి 7వ తేదీ వరకు ఉదయం, 9 నుండి 12 వరకు, పదవ తరగతి, మధ్యాహ్నం 2.30, నుండి 5.30 వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగుతాయని,పదవ తరగతి కి 247మంది విద్యార్థులు, ఇంటర్మీడియట్ కు 290 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని తెలిపారు. మహబూబాబాద్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల హై స్కూల్, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.పరీక్ష జరుగు సమయాలలో ఆ ప్రాంతంలో 144 సెక్షన్ విధించడం, జిరాక్స్ సెంటర్లు మూసివేయడం జరుగుతుందన్నారు.పరీక్షా కేంద్రంలోకి మొబైల్ ఫోన్స్ ఎలక్ట్రానిక్స్ వస్తువులు అనుమతి లేదన్నారు.పరీక్షా కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలన్నారు. త్రాగునీరు ఏర్పాటు చేయాలని, పరీక్ష కేంద్రాలలో వైద్య శిబిరాలు నిర్వహించాలన్నారు. పోలీస్, రెవెన్యూ, విద్యాశాఖ, పోస్టల్, విద్యుత్, మున్సిపల్, మెడికల్ తదితర శాఖలు సమన్వయంతో కలిసి పనిచేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి వి. రాజేశ్వర్, ఎన్పీడీసీఎల్ ఎస్సీఈ నరేష్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మురళీధర్, డి పి ఆర్ ఓ రాజేంద్రప్రసాద్, టౌన్ సిఐ దేవేందర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనుల్లో వేగం పెంచండి

### కుడా ఛైర్మెన్ ఇనగాల వెంకట్రామి రెడ్డి

### వైస్ చైర్మన్ తో కలిసి క్షేత్ర స్థాయి లో పరిశీలన



హనుమకొండ సెప్టెంబర్ 20, మేజర్ న్యూస్; కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ (కుడా) కు చెందిన అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని కుడా ఛైర్మెన్ ఇనగాల వెంకట్రామి రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం వైస్ ఛైర్మెన్, బల్దియా కమీషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే తో కలిసి క్షేత్ర స్థాయి లో పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భం గా ఛైర్మెన్ వైస్ చైర్మన్ లు ఆగ్గలయ్య గుట్ట ప్రాంతంలో జైన గుట్ట ఆలయ ప్రాంతాన్ని పరిశీలించి ఆలయ ఆవరణ పరిశుభ్రం గా ఉండేలా చర్యలు చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. సరిగమప పార్క్ తో పాటు పద్మాక్షి ఆలయ ప్రాంతంలో గల అప్రోచ్ రోడ్డు పరిశీలించారు. ఈ సందర్భం గా వైస్ ఛైర్మెన్ మాట్లాడుతూ బతుకమ్మ పండగ దృష్ట్యా



బతుకమ్మ లను నిమజ్జనం చేయనున్న తరుణం లో కొలనులో పేరుకు పోయిన గుర్రపు డెక్క ను యుద్ధ ప్రాతిపాదికన తొలగించాలని అధికారుల ను ఆదేశించారు. హంటర్ రోడ్ లోని డి కన్వెన్షన్ ప్రక్కన గల కుడా కు చెందిన ఖాళీ స్థలాన్ని పరిశీలించారు. భద్రకాళి బండ్ పై నూతనం గా నిర్మిస్తున్న ఎంట్రెన్స్ లైటింగ్ ఏర్పాటు పనులను డి జోన్ లో కొనసాగుతున్న పనులను పరిశీలించి వేగవంతం గా పూర్తి చేయాలన్నారు. కాకతీయ మ్యూజికల్ గార్డెన్ (కే ఎం జీ) ను సందర్శించిన క్రమం లో గార్డెన్ ఆవరణ పరిశుభ్రం గా ఉండేలా చూడాలని, ఫౌంటెన్ ఏర్పాటు తో పాటు గ్రీనరీ పెంపొందించి ప్రారంభోత్సవానికి సిద్దం చేయాలని ఆదేశించారు. భద్రకాళి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మాడ వీధుల పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమం లో సిపిఓ అజిత్ రెడ్డి, ఈఈ భీమ్ రావు, భద్రకాళి ఆలయ ఈఓ శేషు భారతి, కుడా ఏ ఈ సిద్ధార్థ నాయక్, భద్రకాళి ప్రధాన అర్చకులు శేషు తదితరులు పాల్గొన్నారు.

## భూగర్భ డ్రైనేజీ, వరద నీటి పారుదల వ్యవస్థకు డిపిఆర్ రూపొందించండి




### నగర మేయర్ గుండు సుధారాణి

వరంగల్ టౌన్, సెప్టెంబర్ 20, మేజర్ న్యూస్: వరంగల్ మహానగరం లో చేపట్టనున్న భూగర్భ, డ్రైనేజీ వరద నీటి పారుదల వ్యవస్థ ఏర్పాటు కోసం డి పి ఆర్ రూపొందించాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయం కౌన్సిల్ హాల్ లో ఏర్పాటు చేసిన భూగర్భ డ్రైనేజీ, భూగర్భ వరద నీటి పారుదల, నీటి సరఫరా వ్యవస్థ సమగ్ర మాస్టర్ ప్లాన్ పై బెంగళూరు కు చెందిన శుభ్ కన్సల్టెన్సీ ఏర్పాటు చేసిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కార్యక్రమం లో కమీషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే తో కలిసి పాల్గొని సమర్ధ వంతంగా నిర్వహించుటకు మేయర్ తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ హైదరాబాద్ తర్వాత రెండవ అతిపెద్ద మహా నగరమైన వరంగల్ సమగ్ర అభివృద్ధి విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించి బహుముఖ వ్యూహాలను అమలు చేస్తున్నారని తెలిపారు. మౌళిక సదుపాయాల కల్పనతోపాటు సిటీ ఇమేజ్ ను పెంచేందుకు అవసరమైన ప్రణాళికలను రూపొందించుటకు ఆదేశాలు జారీ చేసిన మేరకు నగరం లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయుటకు కన్సల్టెంట్ లను ఆహ్వానించడం జరిగిందని, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేసినపుడే భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ సఫలం అవుతుందని అన్నారు. ఆయా విభాగాలు భాగస్వామ్యమై వారి సూచనలు సలహాలు పరిగణలోకి తీసుకోవడం ద్వారా సర్వే కోసం క్షేత్ర స్థాయి లోకి వెళ్ళినపుడు సమస్య సులభం గా అవగతం అవుతుందని తెలిపారు. రెవిన్యూ ఇరిగేషన్ వారి సహకారం తో ముందుకెళితే భూసేకరణ వంటి అంశాల్లో ఇబ్బందులు ఉండవని, ముఖ్యమంత్రి ఆలోచనల మేరకు వేలకోట్ల వ్యయం తో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ(యు జీ డి) ఏర్పాటు జరగాలని, స్మార్ట్ సిటీ ద్వారా కొత్త రోడ్ లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కేవలం ప్రాథమిక స్థాయి లో సంబంధిత అధికారుల కు భూగర్భ డ్రైనేజీ, వరద నీటి పారుదల పై అవగాహన కోసం మాత్రమే ఈ సమావేశం నిర్వహించడం జరిగిందని, పూర్తి స్థాయి లో ఉన్నతాధికారులు స్టెక్ హోల్డర్స్ ను భాగస్వామ్యం చేస్తూ త్వరలో విస్తృత స్థాయి లో సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు మేయర్ తెలిపారు. కమీషనర్ అశ్వినీ తానాజీ వాఖేడే మాట్లాడుతూ నగరం లో యు జీ డి ఏర్పాటు కు డిపిఆర్ రూపొందిస్తున్న తరుణం లో వివిధ డిపార్ట్మెంట్ లకు చెందిన అధికారులు యు జీ డి ఏర్పాటు లో ఆయా విభాగాలకు చెందిన అంశాల పై అవగాహన కలిగి ఉండి అమూల్యమైన సూచనలు, తాజా (అప్డేట్) సమాచారం అందజేయాలని కోరారు. భూగర్భ డ్రైనేజీ ఏర్పాటు పై ఎన్పిడిసిఎల్, ఆర్ బి, టౌన్ ప్లానింగ్, బల్దియా ఇంజనీరింగ్, కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ, ట్రాఫిక్ పోలీసు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, ఇరిగేషన్, ఎన్ ఐ టి లకు చెందిన అధికారులు ప్రాథమికం గా వారి అభిప్రాయాలను వెలిబుచ్చారు. శుభ్ కన్సల్టెన్సీ కి చెందిన ప్రతినిధులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా నగరం లో వారు చేపట్టబోయే సర్వే, అంశాలను గురించి కూలంకషంగా వివరించారు. కార్యక్రమంలో సి జీ ఎం ఆపరేషన్స్ కిషన్, కుడా సి పి ఓ అజిత్ రెడ్డి, సి ఏం హెచ్ ఓ డా.రాజేష్ సెక్రెటరీ విజయ లక్ష్మి ఇన్చార్జి ఎస్ ఈ రాజయ్య ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడెకర్ ఎన్ పి డి సి ఎల్ ఎస్ఈ మధుసూదన్ రావు పబ్లిక్ హెల్త్ ఎస్ఈ శ్రీనివాస రావు డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, ట్రాఫిక్ ఏ సి పి సత్యనారాయణ, పి సి బి ఈఈ సునీత, ఆర్ బి ఈఈ సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# మిర్చి పంట సాగుపై రైతులకు అవగాహన

## రైతులతో కలిసి మిర్చి క్షేత్ర పరిశీలన

## గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారి కాటంరాజు



పరకాల రూరల్ సెప్టెంబర్ 20 మేజర్ న్యూస్: పరకాల మండలం నాగారం గ్రామంలో గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారి కాటంరాజు మిర్చి పంట క్షేత్ర పరిశీలన భాగంగా బొజ్జం స్వామి కౌలు రైతు మిర్చి పంటను పరిశీలించడం జరిగింది. మిర్చి పంట మొదటి దశలో తెగులను మనం అరికట్టినట్టయితే అధిక దిగుబడులు సాధించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. వేరుకొల్లు, ఎండు తెగులు ,ఆకుమచ్చ తెగుళ్ల వల్ల మొక్కలు చనిపోయి మొక్కల శాతం తగ్గిపోయి దిగుబడి తగ్గే అవకాశం ఎక్కువగా ఉంటుంది. కావున రైతులు మొదటి దఫగానే కార్బన్డిజం1గ్రామ్ మరియు ప్లాంటోమైసిన్ 0. 2 గ్రామ్స్ లీటర్ నీటికి చొప్పున కలుపుకొని స్ప్రే చేసుకోవాలని క్షేత్రస్థాయిలో రైతులను ఉద్దేశించి రైతులకు ఏఈఓ.కాటంరాజు అవగాహన కల్పించడం జరిగింది . ఈ కార్యక్రమంలో రైతులు బొజ్జం స్వామి అల్లే భద్రయ్య అల్లే లక్ష్మి, గౌరు రమణారెడ్డి, అనిల్, మాచన బోయిన చంద్రమౌళి పలువురు రైతులు పాల్గొన్నారు..

# పౌష్టికాహారం తోనే సంపూర్ణ ఆరోగ్యం

## మరిపెడ సూపర్వైజర్ రాజ్యలక్ష్మి

మరిపెడ,సెప్టెంబర్ 20,మేజర్ న్యూస్(సూర్య):పౌష్టికాహారం తోనే కిశోర బాలికలకు సంపూర్ణ ఆరోగ్య ఆరోగ్యవంతులుగా ఉంటారని మరిపెడ సెక్టార్ సూపర్వైజర్ వి.రాజ్యలక్ష్మి అన్నారు.శుక్రవారం మున్సిపాలిటీ కేంద్రంలోని సీతారాంపురం ప్రాథమిక పాఠశాలలోని కిశోర బాలికలకు పోషణ మహోత్సవంలో భాగంగా కిశోర బాలికలకు పోషక పదార్థాల,వాటి వల్ల కలిగే ఉపయోగాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికలు ఆకుకూరలతో పాటు పాలు,పండ్లు,గుడ్లు, పల్లి పట్టీలు,మునగాకు, గోంగూర, రాగులు, సజ్జలు, లాంటి పోషక పదార్థాలు తీసుకున్నట్లయితే ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు.సెల్ఫోన్లతో లాభాల కంటే నష్టాలే ఎక్కువగా జరుగుతున్నాయని తెలిపారు.పిల్లలు సెల్ ఫోన్ లకు దూరంగా ఉండి చదువుపై ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని తెలిపారు.ఫోన్లకు ఎంత దూరంగా ఉంటే అంత మేలు జరుగుతుందం నారు. బాలికలు చట్టాలపై పూర్తిస్థాయి లో అవగాహన కలిగి ఉండాలన్నారు.నేటి సమాజంలో అమ్మాయిలపై జరుగుతున్న అఘాయిత్యాలు , అత్యాచారాలు,హత్యలను తిప్పి కొట్టాలన్నారు. అపరిచిత వ్యక్తులతో ఎక్కువగా మాట్లాడొద్దన్నారు. ఒంటరిగా అమ్మాయిలు ఎటు వెళ్లిన ధైర్య సాహసాలతో తిరిగి ఇంటికి రావాలన్నారు. ఎలాంటి ఆపద వచ్చినా 100 నెంబర్కు డయల్ చేయాలన్నారు.ఫేస్బుక్లకు ఇన్స్టాగ్రామ్స్ నాకు వెళ్లి చాటింగ్ చేస్తూ మోసపోవద్దు అన్నారు.వీరి వెంట బ్యాంకు కాలనీ అంగన్వాడి టీచర్ కె. శ్రీమతి,మున్సిపాలిటీ పరిధిలోని అంగన్వాడీ టీచర్లు రజిని,ఉమారాణి, విజయలక్ష్మి,శ్రీలత,శారద, హలిమ,రాంబాయి తదితరులు పాల్గొన్నారు.

## వేరేశం జ్ఞాపకార్థం పాఠశాల విద్యార్థినీలకు డైరీల బహుకరణ



శాయంపేట, సెప్టెంబర్ 20, ( సూర్య న్యూస్) : మండల కేంద్రంలో ని ప్రభుత్వ జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాలలో ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదువుతున్న విద్యార్థినిలకు స్వాతంత్ర సమరయోధులు కీర్తి శేషులు సామల వీరేశం జ్ఞాపకార్థం ఆయన కుమారుడు శ్రీ మత్స్యగిరి స్వామి దేవాలయ చైర్మన్ సామల భిక్షపతి డైరీలను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు రోజు బోధించే సబ్జెక్టు వారీగా ఇచ్చే హోంవర్క్ లను శ్రద్ధగా రాసి డైరీలలో పేర్కొని ఉపాధ్యాయులకు చూపించాలని ఏమైనా తప్పులు ఉంటే ఉపాధ్యాయులు డైరీలో రాస్తారని అన్నారు. విద్యార్థినిలు క్రమశిక్షణతో బాగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. తాము చదివిన పాఠశాలకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత, ఉపాధ్యాయులు శేఖర్ బాబు, సుజాత, ఉమాదేవి, రేణుక,లక్ష్మీబాయి, కుమారస్వామి,కృష్ణవేణి, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీలు పోషకాహారం తీసుకోవాలి

## ఎంపీడీవో లెక్కల అరుంధతి

దుగ్గొండి సెప్టెంబర్ 20( మేజర్ న్యూస్):పిల్లలు ఆరోగ్యకరంగా జన్మించాలంటే గర్భిణీ స్త్రీలు అన్ని రకాల పోషకాహారం తీసుకోవాలని ఎంపీడీవో లెక్కల అరుంధతి అన్నారు. పోషక మాసం వారోత్సవాల్లో భాగంగా శుక్రవారంమండల కేంద్రంలోదుగ్గొండి క్లస్టర్ అంగన్ వాడి కార్యకర్తలు గర్భిణీ స్త్రీల అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంపీడీవో మాట్లాడుతూ.. గర్భిణీ స్త్రీలు కాల్షియం, ఐరన్ కలిగిన ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, పాలు ఆహారంలో ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉండాలన్నారు.





ఆరోగ్యవంతమైన సంతానం కోసం గర్భిణీలు తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. అంగన్వాడి సూపర్వైజర్ జయరాణి మాట్లాడుతూ... తల్లులు, పిల్లలు అంగ న్ వాడి సెంటర్ ను వినియోగించుకోవాలన్నారు. ప్రతి నెల పిల్లల బరువును పరీక్షించి తగిన పోషకాహారం అందించాలన్నారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా పనిచేస్తున్న అంగన్వాడి సెంటర్లను ఉపయోగించుకోవాలని కోరారు. ఆటపాటలతో పాటు పౌష్టికాహారం ఇస్తూ పిల్లలను అన్ని విధాలుగా తీర్చిదిద్దుతున్నామన్నారు. అనంతరం గర్భిణీ స్త్రీల సీమంతం, చిన్నపిల్లలకు అన్నప్రాసన చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సూపరిండెంట్ రవికుమార్, పంచాయతీ సెక్రెటరీ రాజేంద్ర ప్రసాద్,అంగన్వాడి కార్యకర్తలు బూరుగు శ్రీదేవి, భాగ్యలక్ష్మి, రేణుక, అరుణ, సుజాత, వినోద,ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఎన్‌సీసీ శిక్షణ

### వరంగల్ పదో బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కర్నల్ ఎస్ సెంథిల్ రామదురై

మొగుళ్ల పల్లి సెప్టెంబర్ 20 మేజర్ న్యూస్ (సూర్య ) : మండలంలోని మొట్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను వరంగల్ పదవ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ ఎస్ సెంథిల్ రామదురై సందర్శించారు. వీరికి అసోసియేట్ ఎన్సిసి చీఫ్ ఆఫీసర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లింగాల కుమారస్వామి పూల మొక్కతో సాదరంగా ఆహ్వానించారు. ఎన్సిసి క్యాడేట్స్ తో గౌరవ వందనం స్వీకరించారు. ఎన్సిసి కార్యాలయాన్ని సందర్శించి రికార్డులను, రిజిస్టర్లను, తరగతి గదులను , మైదానాన్ని పరిశీలించారు. అనంతరం ఆ యన మాట్లాడుతూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి కి క్రమశిక్షణ,విద్యార్థుల సత్ప్రవర్తనను పెంపొందించడానికి ఎన్సిసి ఎంతో దోహదం చేస్తుందని తెలిపారు.జూమానసిక,శారీరక దృఢత్వం బాగుపడి చదువు మీద ధ్యాస పెరుగుతుందని,ఎన్సిసి సర్టిఫికెట్ తో ఐఐటీ బాసర,పాలిటెక్నిక్, ఇంజనీరింగ్, మెడికల్ ప్రవేశాలలో రిజర్వేషన్ ఉంటుందని తెలియజేశారు. అలాగే వివిధ కాంపిటేటివ్ పరీక్షలలో ప్రత్యేకమైన రిజర్వేషన్ ఉంటుందని, పోలీస్ ,ఆర్మీ ఉద్యోగాలలో సులభంగా భర్తీ కావచ్చు అని తెలియజేశారు..



తదుపరి పాఠశాల ఎన్సిసి చీఫ్ ఆఫీసర్ ప్రధానోపాధ్యాయులు లింగాల కుమారస్వామి గారు మాట్లాడుతూ మొట్లపల్లి ఉపాధ్యాయుల కృషి ఎనలేనిదని ఎన్సిసి లో చేరేందుకు విద్యార్థులు ఎంతో ఉత్సాహం చూపుతున్నారని వారికి ఎన్సిసి ద్వారా పై చదువులతో పాటు ఉద్యోగ ఉపాధి అవకాశాలలో అద్భుతమైన భవిష్యత్తు ఉంటుందని అన్నారు రాబోయే 10వ తరగతి పరీక్షలలో అత్యుత్తమ ఫలితాలు పొంది ఐఐటి, పాలిటెక్నిక్ లలో అత్యధిక సీట్లు సాధించాలని కోరారు. అనంతరం కమాండింగ్ అధికారి ని శాలువాతో ఉపాధ్యాయులు సత్కరించారు. ఈ సమావేశంలో జూనియర్ కమిషన్ ఆఫీసర్ ప్రేమ ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన బడే నాగజ్యోతి

కన్నాయిగూడెం, సెప్టెంబర్ 20(మేజర్ న్యూస్ సూర్య ): అధికారంలో ఉన్నా లేకున్నా బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా చూసుకుంటామని ములుగు నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి, మాజీ జెడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి అన్నారు. ఇటీవల గుండెపోటుతో మరణించిన బుట్టాయిగూడెం గ్రామానికి చెందిన జనగాం ఈశ్వర్ పెద్ద కర్మకి వంట సామాగ్రి అందించి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు అర్పించడం జరిగింది. దేవాదుల గ్రామంలో బోట రఘుబాబు హఠాత్తుగా మరణిం చడంతో వారి పార్థివ దేహానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించడం జరిగింది. అనంతరం వారి యొక్క కుటుంబ సభ్యులకి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి యొక్క కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుం టామని వారికి అన్ని విధాలుగా సహాయసహకారాలు





ఉంటాయని భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో లక్ష్మీపురం గ్రామక మిటీ అధ్యక్షులు నామని తిరుపతి, మండల సీనియర్ నాయకులు పూజారి కిషోర్,ఏటూరునాగారం మాజీ సర్పంచ్ ఈసం రామ్మూర్తి, మాదరి రామయ్య, బుట్టాయిగూడెం మాజీ సర్పంచ్ కావిరి పద్మ చిన్నికృష్ణ, బుట్టాయిగూడెం యూత్ అధ్యక్షులు జాడి రాజబాబు, కన్నాయిగూడెం మండల ఎస్సీసెల్ అధ్యక్షులు సునార్కని వెంకటయ్య, గోస్కుల రాంబాబు, బిఆర్ఎస్వీ జిల్లా నాయకులు దుర్గం రాజుకుమార్, బుట్టాయిగూడెం గ్రామకమిటీ అధ్యక్షులు సునార్కని సుధాకర్, జనగాం శ్రీనివాస్, లక్ష్మీపతి, కన్నాయిగూడెం మండల యూత్ అధ్యక్షులు నరెడ్ల అశోక్, కావిరి అంజన్ రావు, జనగాం రవీందర్, కావిరి నర్సింహారావు కావిరి దుర్గారావు, కావిరి పార్వతి తదితరులు పాల్గొన్నారు.



# భూ నిర్వాసితులకు న్యాయం చేస్తా

## కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి

హన్మకొండ సెప్టెంబర్ 20 మేజర్ న్యూస్ (సూర్య) ఇన్నర్ రింగ్ రోడ్ లో భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం చేస్తానని కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి బాదిత రైతులకు భరోసా కల్పించారు.ఇన్నర్ రింగ్ రోడ్ లో భూములు కోల్పోతున్న పైడిపల్లి,ఆరెపల్లి గ్రామాలకు చెందిన పలువురు రైతులు శుక్రవారం హనుమకొండ లోని కుడా కార్యాలయంలో ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డిని కలిసి సమస్యలను వివరించి,వినతి పత్రాన్ని అందచేశారు.ఈ సందర్భంగా కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ భూములు కోల్పోతున్న రైతులకు తగిన న్యాయం చేస్తానని, రైతులు అధైర్య పడాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు.

## తక్షణమే పంచాయతీలకు నిధులు విడుదల చేయాలి



దుగ్గొండి సెప్టెంబర్ 20 ( మేజర్ న్యూస్): ప్రభుత్వం తక్షణమే పంచాయతీలకు నిధులు విడుదల చేయాలని మండల పంచాయత్ కార్యదర్శులు కోరారు. పంచాయతీ కార్యదర్శులు ఎదుర్కొంటున్న పలు ఆర్థిక, మానసిక సమస్యల పై మండల అభివృద్ధి అధికారికి వినతి పత్రం అందజేశారు. గ్రామ పంచాయతీలలో తీవ్ర నిధుల కొరత ఉన్నందున గ్రామ పంచాయతీ రోజువారి కార్యకలాపాలకుగాను పంచాయతీ కార్యదర్శుల జీతం డబ్బుల నుండి ఖర్చు చేస్తున్నామని, దీనివల్ల కార్యదర్శులు తీవ్ర మానసిక, ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నమని విన్నవించుకున్నారు.గ్రామాలలో రాబోయే రోజులల్లో బతుకమ్మ, దసరా పండగ ఏర్పాటు చేయవలసిఉన్నందునగా కార్యదర్శులకు మోయలేని ఆర్థిక భారంగా మారనుందని, ఇట్టి విషయము ప్రభుత్వానికి నివేదించి గ్రామ పంచాయతీలకు తక్షణమే నిధులు విడుదల చేయించుటకు చొరవ తీసుకోవాలని కోరారు. ఇప్పటికే ఖర్చు పెట్టిన డబ్బులకు గాను ఐ ఎఫ్ ఎం ఎస్ ద్వార పేమెంట్ చేసిన చెక్కులు సుమారు 10 నెలలుగా క్లియర్ కాలేదని దీని పర్యవసానంగా ఏ ఒక్క ఏజెన్సి గాని, ఏ ఇతర షాప్ యజమాని కూడా గ్రామ పంచాయితీలకు క్రెడిట్ ద్వార సామాగ్రి ఇవ్వలేని పరిస్థితి ఉన్నదని వాపోయారు.కావున తక్షణమే గ్రామ పంచాయితీల యొక్క పెండింగ్ బిల్లులు విడుదల చేయుటకు, గ్రామ పంచాయతి యందు సిబంద్దికి కొన్ని నెలలుగా వేతనాలు చెల్లిచుటకు కూడా నిధులు లేనందున రోజు వారి కార్యక్రమాలు–పనులు అనగా పారిశుధ్య పనుల,ట్రాక్టర్ డిసిల్ కూడా నిధులు లేనందున తీవ్ర ఇబ్బందులకు గురి కావలసి వస్తుందని వివరించారు.మన రాష్ట్రంలో ఏ ఉద్యోగం కూడా తన జీతం డబ్బులతో తన ఇంటికి తన కుటుంబానికి మాత్రమే ఖర్చు చేసుకున్నారు కానీ గ్రామపంచాయతీలో పనిచేయుచున్న ఒక్క పంచాయతీ.

# పోలింగ్ కేంద్రాలను సందర్శించిన డిప్యూటీ సీఈవో



గణపురం సెప్టెంబర్ 20 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని పోలింగ్ స్టేషనులను డిప్యూటీ సీఈవో హరి సింగ్ శుక్రవారం సందర్శించారు. హరిసింగ్, మండలంలోని 125 చెల్పూర్ (రామప్ప కాలనీ) 152 కర్కపల్లి పోలింగ్ స్టేషన్లను సందర్శించారు. బి ఎల్ వోల ధృవీకరణ ప్రక్రియను క్షేత్ర స్థాయిలో ధృవీకరించారు ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు, మరణాలు, బదిలీలు, దిద్దుబాట్లపై వెరిఫికేషన్ నిర్వహించారు కుటుంబాలతో ఇంటరాక్ట్ చేయడం బ్యాలెన్స్ వెరిఫికేషన్ పెండింగ్లు ఈ నెల 26 నాటికి పూర్తి కావాలని ఈ సందర్భంగా అన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు



చిట్యాల, సెప్టెంబర్ 20 మేజర్ న్యూస్: మండలం లోని జూకల్ ఉన్నత పాఠశాల విద్యార్థులు నూనేటి ఐశ్వర్య, శనిగరపు భరత్ లు రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపిక అయినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీకృష్ణ తెలిపారు. ఎంపికైన విద్యార్థులు ఈ నెల 21, 22, 23 తేదీలలో రాజన్న సిరిసిల్ల లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని చెప్పారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, జాతీయ స్థాయికి ఎంపిక కావాలని ప్రధానోపాధ్యాయులు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పిజికల్ డైరెక్టర్ గాజర్ల శ్రీనివాస్, ఉపాధ్యాయులు రాధిక, రాణి, మమత, ఉమ రాణి, రంజిత్ కుమార్, స్వరూప, రూపశ్రీ, రఫీ, రవీందర్, రామకృష్ణ ప్రసాద్ లు విద్యార్థులను అభినందించారు.



## ఎస్ జి ఎఫ్ ఐలో జిల్లా స్థాయికి సన్ వ్యాలీ హైస్కూల్ విద్యార్థులు

భూపాలపల్లి టౌన్ సెప్టెంబర్ 20 మేజర్ న్యూస్ సూర్య:ఎస్ జి ఎఫ్ ఐ లో సన్ వ్యాలీ పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపిక య్యారు. జిల్లా,గ్రామీణ స్థాయి విద్యార్థిని, విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 68 వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ 19న మండల స్థాయిలో జరిగిన అండర్ 14 ఖో ఖో,కబడ్డీ, వాలీబాల్ , అండర్ 17 ఖో ఖో, కబడ్డీ విభాగాలలో భూపాలపల్లి జిల్లా కేంద్రం పుల్లూరి రామయ్య పల్లి గ్రామపంచాయతీ పరిధిలోని సన్ వ్యాలీ హైస్కూల్ విద్యార్థిని ,విద్యార్థులు 17 మంది ఎంపికయ్యారు. జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థిని, విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ మైనాల సురేష్, ప్రిన్సిపల్ మీనం సతీష్ లుఅభినందించి, విద్యార్థులకు పుష్పగుచ్చం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

మరిపెడ,సెప్టెంబర్ 20,మేజర్ న్యూస్(సూర్య): వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఆర్ రవిచంద్రన్ విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఆర్ రవిచంద్రన్ విద్యార్థులకు సూచించారు. శుక్రవారం మున్సిపాలిటీ కేంద్రంలోని సీతారాంపురం ప్రైమరీ స్కూల్ వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఆర్. రవిచంద్రన్ బాలికలకు బాత్ రూమ్ లో వాటర్ సప్లై కోసం వాటర్ ట్యాంకు నల్లా కనెక్షన్లు ఏర్పాటు చేసి ప్రారంభిం చారు.అనంతరం స్కూలు పిల్లలకు నోట్ బుక్స్ పెన్నులు,పేద మహిళలకు చీరలు వితరణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు వారి పిల్లలకు వాసవి క్లబ్ ఎల్లవేళలా చేదోడువాదుడుగా ఉంటు, మా వంతు ఆర్థిక సహాయం చేస్తామని తెలిపారు.పేదల కోసం మరిన్ని స్వచ్ఛంద సేవా సంస్థలు ముందుకు రావాలని వారు కోరారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన పేద కుటుంబాలను ఆదుకోవాలని వారు తెలిపారు. కార్యక్రమానికి వాసవి క్లబ్బు గవర్నర్ గంపా. సాంబమూర్తి,వాసవి క్లబ్ అధ్యక్షులు గర్రెపల్లి. వెంకన్న,ఉప్పల నాగేశ్వరరావు,బోనగిరి. సురేష్, వంగవీటి.భద్రయ్య, వంగవీటి.కిరణ్,ఉప్పల. రాంబాబు ,దారం. నాగేశ్వరరావు,గర్రెపల్లి. జానకి రాములు,వాసవి క్లబ్ అధ్యక్షురాలు గర్రెపల్లి మంజులాదేవి తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ వ్యవస్థను నిర్వీర్యం చేసే కుట్రలు మానుకోవాలి

## జిల్లా పిడి ఆఫీసులో సిఐటియు వినతి

మహబూబాబాద్ టౌన్, సెప్టెంబర్ 20, మేజర్ న్యూస్ (సూర్య): ఐసిడిఎస్ ను నిర్వీర్యం చేస్తూ వరంగల్ జిల్లా గీసుకొండ మండలం ఆర్జాతండాలోని మూడవ తరగతి వరకు పూర్వ ప్రాథమిక విద్యను ప్రారంభించే నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బెస్త సంపూర్ణ ద్వారా స్నేహ బిందు సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పీడీ కార్యాలయంలోని ప్రతినిధి రాజు కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యావ్యవస్థలో మార్పులు చేస్తామని, అంగన్వాడీ కేంద్రాలను ప్లే స్కూల్స్ గా మారుస్తామని, మూడవ తరగతి వరకు అంగన్వాడీ కేంద్రాలలో విద్యాబోధన ఉంటుందని, ప్రతి సెంటర్ కు ఒక టీచర్ ను నియమిస్తామని 2024 జులై 19న హైదరాబాదు సచివాలయంలో విద్యావేత్తలు, విశ్రాంతి అధికారులతో జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి ప్రకటించారు. ఈ నిర్ణయం ఐసిడిఎస్ కు



నష్టమని, అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ ఉపాధి ప్రశ్నార్థకమవుతుందని ఇది నూతన జాతీయ విద్యా విధానం చట్టం అమల్లో భాగమని ఈ నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని జూలై 21న యూనియన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వానికి వినతిపత్రం ద్వారా తెలియజేశారని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఐసిడిఎస్ అంటే కేవలం విద్య మాత్రమే అని భావించడం సరికాదని అన్నారు. ఐసిడిఎస్ అంటే మాతా శిశు మరణాలను, పోషకాహార లోపాన్ని తగ్గించడం, స్కూలు మానివేసే పిల్లల సంఖ్యను తగ్గించడం లక్ష్యమని గుర్తు చేశారు. ఐసిడిఎస్ ను నిర్వీర్యం చేస్తూ కేంద్ర ప్రభుత్వం ఐసిడిఎస్ బాధ్యతలు నుండి పూర్తిగా తప్పుకొని ప్రైవేటీకరణ చేస్తూ 2020లో కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నూతన జాతీయ విద్యా విధానం చట్టాన్ని దేశంతో పాటు తెలంగాణ రాష్ట్రంలోని అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ వ్యతిరేకిస్తున్నారని అన్నారు. గర్భిణీ ,బాలింతలు ,చిన్న పిల్లలు, కౌమార బాలికలకు నష్టం కలిగించే ఈ విధానాన్ని వెంటనే ఉప సంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

అంగన్వాడి రిటైర్మెంట్ బెనిఫిట్స్ జీవో నెంబర్ 10 ప్రకారం టీచర్కు రెండు లక్షలు హెల్పర్ కు లక్ష రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ ) నాయకులు తిరుపతమ్మ, స్వరూప, లలిత, సరోజ, నీలాదేవి, పద్మ, సంధ్య తదితరులు పాల్గొన్నారు.